17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం | 16 నవంబర్ 2023 | పేజీలు 12





- విధులు మరచి వసూళ్లలో ఆరితేరితివా.. క్రిష్ణా ..
- అనుమతుల పేరిట భారీగా అక్రమ వసూళ్లు
- ఒక్కొక్కరి నుంచి రూ. పాతిక వేలు డిమాండ్
- 'ప్లానింగ్' విభాగంలో అవినీతి డబ్బులే డబ్బులు
- శాఖనే శాసిస్తున్న చిరుద్యోగి పాత్రికేయులైతేనేమి మామూలివ్వాల్సిందే

# క్రిష్ణ.. క్రిష్ణా..!!

పట్టణంలోని ఓ గ్యాస్ గోడౌన్ సమీపంలో ఓ పాత్రికేయుడు ఇంటి నిర్మాణం కోసం టౌన్ ప్లానింగ్ లో దరఖాస్తు చేశారు. ఆ శాఖను శాసిస్తున్న చిరుద్యోగిని కలవాలని ఆ శాఖకు చెందిన కొందరు వ్యక్తులు సూచించారు. అసలు విషయం తెలుసుకున్న పాత్రికేయుడు సైతం ఆ చిరుద్యోగిని కలిసి తమ కష్టాలు ఏ కరువు పెట్టి ప్రాధేయపడి చివరికి రూ.16000 ఇచ్చుకొని అనుమతి పొత్రాన్ని పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**నిత్యం జరుగుతున్న అవినీతి తంతు.**

ఇది ధర్మవరం మున్సిపాలిటీ లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో నిత్యం జరుగుతున్న అవినీతి తంతు. ఇక్కడ ఇంటికి సంబంధించి ఏ సమస్య పరిష్కారానికైనా వెళితే 'కృష్ణార్పణం ' చేయందే ఒక ఫైల్ కూడా కదలని పరిస్థితి. అక్కడ అంతా ఆ చిరుద్యోగిదే రాజ్యం. ఆ శాఖలో అధికారైనా సిబ్బంది అయినా ఆ చిరుద్యోగి మాట వినాల్సిందే. లేదంటే తనకున్న పలుకుబడిని ఉపయోగించి తీవ్ర ఇబ్బందులు పెట్టి మానసిక క్షోభకు గురిచేస్తుంటా డన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అంతెందుకు ఆ శాఖ సిబ్బందైనా లైసెన్సుడ్ సర్వేయర్లైనా కార్యాలయానికి వెళ్ళగానే కృష్ణ..కృష్ణా... అంటూ నామస్మరణం చేయాల్సిందే. లేదంటే వారికి కష్టాలు తప్పవు. ఆ శాఖనే గుప్పెట్లో పెట్టుకోవడంతో ఆ చిరుద్యోగి అక్రమార్జనకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. పట్టణవాసులు సమస్యపై వచ్చిన ప్రతి పనికి ఓ రేటు పెట్టి వసూలు చేస్తుంటాడు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన, అనుమతుల కోసం వచ్చిన అక్కడ సమస్యను బట్టి

పేరు చెప్పడానికి భయపడుతున్న ధర్మవరం పట్టణం సంజయ్ నగర్‌కు చెందిన ఓ వ్యక్తి. తన కొత్త ఇంటి నిర్మాణం కోసం టౌన్ ప్లానింగ్ విభాగంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆ శాఖ అధికారులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. అవినీతిలో మునిగితేలుతున్న ఓ చిరుద్యోగి ఏకంగా రంగ ప్రవేశం చేసి రూ. పాతిక లక్ష డిమాండ్ చేశారు. ఇవ్వకపోతే నీ ఇష్టం. ఎవరి దగ్గరికి వెళ్లినా చివరికి నా వద్దకు రావాల్సిందే అంటూ హెచ్చరించారు. అసలు విషయం తెలుసుకున్న దరఖాస్తుదారుడు అడిగినంత ఇచ్చుకొని అనుమతి పత్రాన్ని పొందాల్సి వచ్చింది.

n ధర్మవరం మేజర్ న్యూస్ -

మిగతా 03 ››

# జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపించాలి



## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

వజ్రకరూర్ మండల కేంద్రంలోని శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 78 అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాలలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

మిగతా 02 ››

ఇటీవలి కాలంలో మందుల దుకాణదారులు కొన్న మందుల ధరలపై రాయితీలు ఇస్తున్నారు. ఈ పేరుతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. అయితే ఇక్కడో కిరికిరి పెడుతున్నారు. కొత్తగా హెూటల్ పెట్టగానే అహారం రుచి, నాణ్యత, పరిమాణం అన్ని అద్భుతంగా ఉంటాయి. వినియోగదారునికి ఎంతో ప్రేమగా ఆహ్వానం ఉంటుంది. హెూటల్ కు మంచి పేరు వచ్చి కొంతకాలం గడిచాక కస్టమర్లకు వచ్చే చిక్కులు అన్ని ఇన్ని కావు. ఆహారంలో నాణ్యతకు తిలోదకాలు, కస్టమర్లకు వచ్చే చిక్కులు అన్ని ఇన్ని కావు. ఆహారంలో నాణ్యతకు తిలోదకాలు ఇస్తారు..యజమాని మాట తీరు మారుతుంది.అలవాటు పడ్డ జనం ఆ హెూటల్ కు ఇష్టం లేకున్నా వచ్చి వెళుతుంటారు. ప్రస్తుతం మందుల దుకాణం వాళ్ళది అదే పరిస్థితి. కొంతకాలం కస్టమర్లను ఆకర్షించేందుకు మందుల ధరలపై 30 శాతం రాయితీ అని బోర్డ్ పెడతారు. కాలం గడిచే కొద్దీ బోర్డ్ అలాగే ఉంటుంది.రాయితీ తగ్గిపోతుంది. పట్టణంలో చాలాకాలంగా చాలామంది మందుల దుకాణాలను నిర్వహిస్తున్నారు.

n కళ్యాణదుర్గం. మేజర్ న్యూస్




# డాక్టర్ చీటీతో పనిలేదు!!

- ›› నిద్రమాత్రలు అయినా స్టెరాయిడ్స్ అయినా ఇచ్చేస్తారు
- ›› రోగం ఏదైనా మందులిస్తున్నారు
- ›› అసలును పోలిన నకిలీ మందులే అధికం
- ›› అన్ని మందుల దుకాణాలది ఇదే తీరు
- ›› డిస్కౌంట్ పేరుతో వినియోగదారులకు ఎర

04 పేజీలో

**అక్కడ వారు చెప్పిందే వేదం.**

రూ.5 వేల విలువైన మందులు కొన్నా అందులో పది రూపాయలు కూడా వదిలేవారు కారు. పట్టణానికి చెందిన పలువురు మందుల షాపు యజమానులు చాలా ఏళ్లుగా నిర్వహిస్తూ వస్తున్నారు వీరు. మందుల ధరలపై 30 శాతం రాయితీ ఇస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇంకేముంది దీర్ఘకాలిక రోగులు( షుగర్, బిపి,థైరాయిడ్, బ్రాంకైటిస్) నిత్యం వాడే మందులు వాడే రోగులకు ప్రతినెలా వేలాది రూపాయలు ఖర్చు అవుతుంది. ఇలాంటి వారంతా ఈ దుకాణానికి విరుచుకుపడ్డారు. అయితే గతంలో రూపాయి కూడా తగ్గించకుండా ఏళ్ల తరబడి డబ్బు రాశులు పోసుకున్న మందుల దుకాణదారులు కొత్త దుకాణం యజమానిపై తిరగబడ్డారు.

# పార్థుడి క్షమాపణతో సద్దుమణిగిన వివాదం!

పుట్టపర్తి మేజర్ న్యూస్:

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సమీపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో గందరగోళం నెలకొనగా పార్థుడి క్షమాపణతో వివాదం సద్దుమణిగింది. వివరాలలోకి వెళ్తే బుధవారం బ్రాహ్మణపల్లి లోని ఓ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలతో పాటు కుల సంఘాల నేతృత్వంలో సమీక్ష సమావేశం జరిగింది. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కర్నూలు జిల్లాకు చెందిన కెఇ కృష్ణమూర్తితో పాటు శ్రీ సత్యసాయి జిల్లాకు



మిగతా 4లో

వడ్డెర సంఘం నేతలను సముదాయిస్తున్న కందికుంట వెంకటప్రసాద్



## తెదేపా నేత బీటెక్ రవి అంటే

# ముఖ్యమంత్రి జగన్‌కు భయం

### బీటెక్ రవి అక్రమ అరెస్టును ఖండించిన మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం, మేజర్ న్యూస్ :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెదేపా నేత, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు విమర్శించారు.

మిగతా 3లో

## నెలగొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా బుధవారం టీడీపీ అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు గుంతకల్లు మండలంలోని నెలగొండ గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, దేవర జయప్ప, హనుమన్న, కురువ సంజప్ప, భరత్ కుమార్, బోయ సాయికుమార్, హరినాథ్, సంజీవ, మురళి, అశోక్, తలారి సురేష్, కళ్యాణ్ బాబు, ధనుంజయ, కేశవ, వెంకట ప్రసాద్, చాగంటి గోవిందరాజులు, జానకి, రాధా, నారాయణ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## 'ధర్మ ప్రచార వారోత్సవాలను' ప్రారంభించిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 21పుణ్యక్షేత్రాలలో "ధర్మ ప్రచార వారోత్సవాలను" కొనసాగించాలని నిర్వహించడంతో అందులో భాగంగా బుధవారం గుంతకల్లు నియోజకవర్గంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంలో ఒకటైన గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజ కవర్గం శాసనసభ్యులు వై వెంకటరా మిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతిరెడ్డి లు హాజరై ధర్మ ప్రచార వారోత్సవాలను ప్రారంభించారు. మొదటగా వీరికి ఆలయ ఈవో గురుప్రసాద్, ఆలయ కమిటీ ధర్మకర్త సుగుణమ్మ, మరియు ఆలయ పాలక మండల సభ్యులు లోకనాథ్ శర్మ, పాటిల్ రాధిక, గంతులు లక్ష్మీదేవి, గంతుల రామకృష్ణమ్మ, సరోజమ్మ, శోభ శారద, రమేష్, అర్చకులు పూర్ణం కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కసాపురం గ్రామం వైఎస్సార్‌సిపి నాయకులు, కసాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మ ప్రచార మహోత్సవంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు బుధవారం ధర్మ ప్రచార మహోత్సవంలో భాగంగా గుంతకల్లు మండలం గుండాల తాండ గ్రామంలో ఆంజనేయ స్వామి వారి ప్రాకారోత్సవం నిర్వహించి, గ్రామములో ఉన్న సేవ లాల్ గుడి వద్ద ఆంజనేయ స్వామి వారికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ ఆదేశాల మేరకు మండల కేంద్రం నందు బుధవారం స్థానిక గ్రంథాలయం నందు ఘనంగా 56వ గ్రంథాలయ వారోత్స వలలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారి రజని పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ విశిష్టత 17న కవి సమ్మేళనం వంటి బృహత్తర కార్యక్రమాలు వారోత్సవాలలో నిర్వహించడం జరుగుతుందని 18న పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వంటి పోటీలు నిర్వహిస్తామని అన్నారు. 19న దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా సాధికారిక దిశా చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని చివరి రోజైన 20వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గోపి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా చంద్ర



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఎంఆర్పిఎస్ కుందుర్పి మండలం నూతన అధ్యక్షుడిగా చంద్రన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీ ఎస్ ఆర్ జె ప్రకాష్ వర్గం జిల్లా అక్కులప్ప, తాలూకా నాయకులు లక్ష్మణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దళిత సమస్యల కోసం నిరంతరం ముందుండి పోరాటాలు చేస్తున్న (ఎమ్మార్పీఎస్) ఆర్ జె ప్రకాష్ నాయకత్వంలో అన్ని మండలాల్లో నూతన కార్యవర్గం ఎంపిక చేశామని కుందుర్పి మండల అధ్యక్షుడిగా కరీగానిపల్లి గ్రామానికి చెందిన చంద్రన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని విద్యార్థులు, నిరుద్యోగులు వాటిని వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉరవకొండ శాఖ గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమా మోహన్ రెడ్డి, సంస్థ కార్యదర్శి రమ ఆదేశాల మేరకు శాఖ ఉరవకొండ గ్రంథాలయంలో బుధవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వై. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు రావడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ఇక్కడ అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలతోపాటు రిఫరెన్స్ పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను ఇప్పటినుంచే చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. మంచి పుస్తకం మంచి స్నేహితులుతో సమానమని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో, ఒక్క పుస్తకం కొనుక్కో అన్న పెద్దల సూక్తుని ప్రతి ఒక్కరూ అనుసరించాలి అని అవగాహన కల్పించారు. పత్రికలను చదవడం అలవాటుగా చేసుకుంటే ప్రపంచంలో నల మూలల జరిగే అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవచ్చని చెప్పారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి, వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థలలో జరుగుతున్నటువంటి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు శాఖ గ్రంథాలయము నందు కూడా గ్రంథాలయఅధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. బుధవారం గ్రంథాలయ వారోత్సవాల 15వ తేదీ రెండవ రోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఈ పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత మండల తహసిల్దార్ వెంకట చలపతి మరియు ప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధరన్ విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకట చలపతి మాట్లాడుతూ ప్రపంచ మేధావులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద లాంటి వారు పుస్తక పఠనము ద్వారా ఎక్కువ పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా ప్రపంచ మేధావులుగా గుర్తింపు పొందినారని ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 40 వేల పుస్తకాలను చదివి ప్రపంచ మేధావుల్లో మూడో వ్యక్తిగా గుర్తింపు పొందినారని కావున వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి కూడా కేవలం పుస్తక పఠనం అలవర్చుకోవాలని వారి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని కోరారు. పి కమ్మన్న గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే విజ్ఞానాన్ని గ్రంథాలయాలు అందిస్తున్నాయని కావున ప్రతి పౌరుడు ప్రతి విద్యార్థి ప్రతి చదివరి వారికి కావలసిన పుస్తకాలను గ్రంథాలయానికి వచ్చి చదివి విజ్ఞానాన్ని పొంది ఉత్తమ పౌరులుగా వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు సహ గ్రంథాలయాధికారిని ఎం హేమలత, రికార్డ్ అసిస్టెంట్ సి రాము, పాఠకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు నిజమైన ఆయుధం పుస్తకం..

### గ్రంథాలయ అధికారి శిరీష



**గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** 56వ గ్రంథాలయ వారితోత్సవాలు భాగంగా రెండో రోజు గార్లదిన్నె శాఖా గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమమును నిర్వహించిన గ్రంథాలయ అధికారి శిరీష.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిలోత్తమ మాట్లాడుతూ పుస్తకము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని చెప్పారు. అలాగే గ్రంథాలయాధికారిణి శిరీష మాట్లాడుతూ...పుస్తకం పఠనం ప్రాముఖ్యత గురించి వివరిస్తూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారం అని గ్రంథాలయంలో వున్న అన్ని రకాల పుస్తకాలు పత్రికలు వుంటాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం వారు కాంపిటీషన్స్ సంబంధించిన పోటీ పరీక్షలకు పుస్తకాలు ను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిలోత్తమ , ఉపాధ్యాయులు గుర్రప్ప శారద ,విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



### జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలకు

## త్వరితగతిన పరిష్కారం చూపించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు ఎలాంటి ఆలస్యం లేకుండా మండల స్థాయిలోనే పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ లేకుండా నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వికసిత్ భారత్ సంకల్ప యాత్రకి సంబంధించి జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హెల్త్, ఎస్డీజి పారామీటర్స్, ఎల్పిజి సర్వీసులు, రేషన్, తాగునీరు, హౌసింగ్, గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, ఇన్సూరెన్స్ పథకాలు, జల్ జీవన్ మిషన్, తదితర అన్ని రకాల కార్యక్రమాలు, పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి కలిగించాలని, ఈ కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి 60 రోజులపాటు రోజుకు రెండు గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని, కాయ శాఖల అధికారులు ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. పథకాలపై పాఠశాల స్థాయిలో కాంపిటీషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఎస్ఓ శోభారాణి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, డిపిఓ ప్రభాకర్ రావు, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిఈఓ నాగరాజ్, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిఎల్డిఓ ఓబులమ్మ, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, మార్కెటింగ్ ఎడిచౌదరి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, స్పందన తహసీల్దార్ వాణిశ్రీ, కెఆర్సిసి తహశీల్దార్ మారుతి, డిఎల్డివో ఓబులమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, మండల తహసిల్దార్ అనిల్ కుమార్, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప శాఖ గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 25మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### మానసిక ఇబ్బందులను ఎదుర్కొని...

## రైతులు మనోధైర్యం కలిగి ఉండాలి

### పురుగుమందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తీవ్ర వర్షాభావంతో పంట దిగుబడులు కోల్పోయి, సాగుకు పెట్టిన పెట్టుబడులు గిట్టుబాటు కాక, అప్పులు తీర్చలేక మనోవేదనతో ఉన్న రైతులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, ప్రతి ఒక్కరూ మనోధైర్యం కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ కోరారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోర్ కమిటీ ఆధ్వర్యంలో జీవన రేఖ రైతు ఆత్మస్థైర్య పథకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోర్ కమిటీ సభ్యులు మండల వ్యవసాయ అధికారి, డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్, ఉప తాసిల్దార్, ఎస్సై పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో జీవన రేఖ ఆత్మస్థైర్యం పథకం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. మానసికంగా ఇబ్బందులు పడుతున్న రైతులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని వారిలో మనోధైర్యాన్ని కలిగించారు. మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆత్మస్థైర్యం పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తుందని భరోసా కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ పలు పురుగుమందుల దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దుకాణాల్లో ఎటువంటి రికార్డులు లేని కారణంగా రూ.15లక్షల40 వేలు, రూ.80వేల విలువైన అనుమతులు లేని పురుగుమందులను సీజ్ చేసినట్లు ఏడిఏ పద్మజ, మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. అదేవిధంగా అదేవిధంగా మూడు రోజుల క్రితం శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులో ఇలాంటి అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతున్న రూ.1లక్ష70వేల విలువైన పురుగుమందులను కోర్టు కస్టడీకి పంపినట్లు వెల్లడించారు. రైతులు దుకాణాల్లో తీసుకున్న పురుగు మందులకు అవసరమైన బిల్లులు పొందాలని అధికారులు సూచించారు.

## తెదేపా నేత బీటెక్ రవి అంటే ముఖ్యమంత్రి జగన్‌కు భయం

మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం కాలవ మీడియా సమావేశంలో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా - జనసేన పార్టీలు కలిసి 160 స్థానాలకు తగ్గకుండా గెలవ బోతున్నాయని జగన్ ఓటమి భయంతో తెదేపా ముఖ్య నేతలను, నాయకులను అరెస్టు చేయించడం ఆయనకు మతిస్థిమితం సరిగా లేదని దుయ్యబట్టారు. వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి) ని పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేయడాన్ని కాల్వ శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. జనవరి 25న కడపలోని దేవుని కడప ఆలయం, పెద్ద దుర్గా సందర్శనకు వచ్చిన నారా లోకేష్ కు స్వాగతం పలకడానికి తెదేపా నాయకులు కార్యకర్తలతో బీటెక్ రవి పెద్ద సంఖ్యలో కడప విమానాశ్రయం ఒక ద్వారం వద్దకు చేరుకున్నారన్నారు. తమ అధినేతకు స్వాగతం పలడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదము తోపులాట చోటు చేసుకున్నాయన్నారు. దాదాపు పది నెలల అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సహంతో బీటెక్ రవిని పులివెందుల నుంచి బయలుదేరి కడపకు వస్తుండగా నంది మండలం వద్ద అరెస్టు చేసి కొల్లూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం కడప కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్ విధించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ఓటమిని అంగీకరించినట్లు కాలువ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రత్యర్థులైన తెదేపా బీటెక్ రవిని అన్యాయంగా కేసులో అరెస్టు చేయడం రిమాండ్కు పంపడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి బీటెక్ రవికి ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర పోలీసులు బాధ్యత వహించాలని కాల్వ శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తుండగా తెదేపా నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, పోలీసుల చేత అరెస్టు చేయించడం జైలుకు పంపడం సీఎం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని కాల్వ శ్రీనివాసులు జోస్యం చెప్పారు.

### మండల సమస్యల పరిష్కారానికి

## కృషి చేయండి

### మండల సమావేశంకురాని అధికారులపై చర్యలు తీసుకుంటాం ఎంపీపీ పెద్దన్న



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేదంటే ప్రజలకు అభివృద్ధి జరగదని సర్వసభ్య సమావేశం రాని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ పెద్దన్న తెలిపారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనులు చేయాలని లేదంటే ప్రజలు అభివృద్ధి జరగదని అధికారులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి పృథ్వీసాగర్ మాట్లాడుతూ 8243 మందికి క్రాఫ్ట్ బుకింగ్ చేయడం జరిగిందని రబీ సీజన్లో నల్ల రేగడి భూములకు పప్పు సెనగ 3100 క్వింటాల్లో పంపిణీ చేసామని, బోర్ల కింద వేరుశనగ విత్తనం వేసే రైతులకు త్వరలో విత్తనం పంపిణీ చేస్తామన్నారు. హౌసింగ్ ఏఈ శివారెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వారికి ఇంటి నిర్మాణాలకు బిఎల్ లో ఉన్న వాటికి ఆర్డిటీ సంస్థ వారు 60వేల సహాయం అందిస్తారని వారు తొందరగా ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రస్తుతము జల జీవన్ పనులు వేగంగా జరుగుతున్నాయని జరుగుతున్నాయని, 14 పంచాయతీలకు బోర్లు మంజూరు చేశారని తొందరలోనే బోర్లు వేయిస్తామన్నారు. వైద్య డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నేషనల్ లైఫ్ స్టాక్ స్కీం కింద రైతులకు పశువుల కాపర్లకు పశువులకు గొర్రెలకు సబ్సిడీతో లోన్లు ఇస్తామని నూరు గొర్రెల ఐదు పొట్టేళ్లకు ఒక యూనిట్ కింద రూ.20లక్షలు రుణాలు మంజూరు చేస్తామని 50% సబ్సిడీ ఇస్తామన్నారు. దీనికి బ్యాంకు అధికారులతో రైతులు మాట్లాడుకుని లోను మంజూరు చేసుకోవాల్సిందిగా తెలిపారు. రెవిన్యూ అధికారి హుస్సేన్ పీరా మాట్లాడుతూ 2023 సంవత్సరంకు 30 అనుభవం పూర్తయిన వారికి అసైన్ ల్యాండ్ హక్కుపత్రం భూ సర్వే అయిన తర్వాత వారికి హక్కు పత్రాలు అందిస్తామని తెలిపారు. ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ ఆవులన్న ప్రధాన రహదారి నుంచి ఊరులోకి రోడ్డు అద్వానంగా ఉందని రోడ్డు మరమ్మతుల చేయడానికి ఎంపీపీ నిధుల నుంచి మూడు లక్షలు మంజూరు చేయాలని అడగగా ఎంపీపీ మాట్లాడుతూ కోటి 50 లక్షలతో తారు రోడ్డుకి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే తారు రోడ్డు వేయిస్తామన్నారు. కావాలంటే ఎక్కడైతే రోడ్డు ఇబ్బంది ఉందో ఆక్కడ సిసి రోడ్డు వేయడానికి మూడు లక్షలు మంజూరు చేస్తామని సర్పంచుకు తెలిపారు. ఎంఈఓ హరికృష్ణ మాట్లాడుతూ నాడు నేడు కింద 33 పాఠశాలలో పనులు జరుగుతున్నాయని ప్రభుత్వం నుంచి వచ్చింది నిధులు 98% ఖర్చు చేసి పనులు చేయడం జరిగిందని నిధులు మంజూరు అయిన వెంటనే మిగిలిన పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పిఆర్ జై సుధాకర్ మాట్లాడుతూ 14 గ్రామ సచివాలయంలో 7 పూర్తయింది. మిగిలిన 7 సచివాలయాలను డిసెంబర్ నెలాఖరు లోపల పూర్తి చేస్తామన్నారు. ఆర్టీసీ అధికారులను సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప మండలానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు అడగడం జరిగింది. ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ స్మశానానికి వెళ్లే దారిలో మురుగునీటిని వంకలోకి త్రిప్పి స్మశానానికి సిసి రోడ్డు వేయిస్తామని తెలిపారు. ఏ శాఖకు సంబంధించిన అధికారులు ఆ శాఖకు సంబంధించిన విషయాలను మండల సమావేశంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి డాక్టర్ రిషికేష్ ఏపీవో స్వాతి, ఏపిఎం ఆంజనేయులు, విద్యుత్ శాఖ గంగాధర్, హార్టికల్చర్ అధికారి కృష్ణ తేజ, ఆర్టీసీ అధికారి, పంచాయతీ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణ.. క్రిష్ణా..

మొదటి పేజీ తరువాయి



రూ.25వేల నుండి వసూలు చేస్తుంటాడు అన్న విమర్శలు పట్టణ వాసుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఈ లెక్కన ప్రతినెల రూ.30 నుంచి రూ.40 లక్షల దాకా దండుకుంటున్నట్లు కార్యాలయంలో నే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇందులో కొత్త అనుమతుల కింద రూ 10 నుంచి రూ. 15 లక్షలు దాక అక్రమార్జన గడిస్తున్నట్లు సమాచారం. అక్రమార్జన రూపంలో వచ్చిన మొత్తాన్ని ఎవరికి ఎంత పంచాలో ఈ చిరుద్యోగే నిర్ణయిస్తారనే విమర్శలు కూడా లేకపోలేదు.

### అవినీతి ఎలా జరుగుతుందంటే....

ధర్మవరం పట్టణంలో కొత్తగా గృహ నిర్మాణాలుఅధికంగానే కొనసాగుతుంటాయి. నిర్మాణాలకు మునిసిపల్ టౌన్ ప్లానింగ్ నుంచి అనుమతి తప్పనిసరి. దీంతో పలువురు ఇంటి నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అనుమతి కోసం దరఖాస్తులు చేసుకుంటారు. దరఖాస్తు చేసుకునే ముందు లైసెన్స్ సర్వేయర్ నుంచి స్కెచ్ తో పాటు దరఖాస్తు ఇస్తారు. సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది సదరు నిర్మాణ స్థలానికి వెళ్లి పరిశీలించి కొలతలు వేసిన అనంతరం స్థల పరిమాణాన్ని బట్టి ఫీజు చెల్లించుకుని అనుమతి పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కొలతలే ఇక్కడ నిర్వహించే ఆ శాఖకు కల్పతరువుగా మారుతోంది. అధిక కొలతలు చూపి ఎక్కువ మొత్తంలో ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఆ ఇంటి యజమానిని హెచ్చరిస్తారు. అంత మొత్తం ఎందుకు చూసుకొని తగ్గించండి అంటూ నిర్మాణదారుడు అడగడం మొదలెడతాడు. అయితే మీరు మళ్లీ కలవండి మాట్లాడదాం అంటూ వెళ్లిపోతారు. సాయంత్రం సదరు ఇంటి యజమాని వారి వద్దకు వెళ్లగానే చిరుద్యోగిని కలుపుతారు. ఆయన అది ఇది చెప్పి మీకు కొలతలు తగ్గిస్తాం మాకు ఏమిస్తావ్ అంటూ బేరమాడుతారు. చివరకు రూ.25వేలు లేనిదే ఒప్పుకోరు. చేసేది లేక అడిగింది ఇచ్చుకొని అనుమతి పత్రం పొందే పరిస్థితి నెలకొంది. ఎవరైనా అదనంగా డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే సరేలే అంటారు. చివరికి కాళ్ళు అరిగేలా తిరిగినా అదిగో ఇదిగో అంటూ తిప్పుకుంటారు తప్ప అనుమతి పత్రం మాత్రం లభించదు.

### అనుమతి లేని నిర్మాణాలు జరుగుతుంటే మాత్రం..

సాధారణంగా పట్టణవాసులు వివిధ సమస్యల పైన అధికారుల వద్దకు వెళ్లి విన్నవిస్తుంటారు. ఆ సమస్య పరిష్కరించడానికి అదిగో ఇదిగో అంటూ తిప్పుకుంటూ కాలక్షేపం చేస్తుంటారే గాని పరిష్కరించిన పాపాను పోరు. ఎక్కడైనా అనుమతి లేని నిర్మాణాలు సాగుతుంటే మాత్రం ఆ పని మొదలు పెట్టారో లేదో వెంటనే ప్రత్యక్షమవుతుంటారు ఈ శాఖకు చెందిన ఘనులు. అనుమతి లేకుండా పునాదులు వేసిన, ఇంటి నిర్మాణాలు చేపట్టిన, ఇంటికి కాంపౌండ్ వేసుకున్నా, మరుగుదొడ్డికి గుంత తీస్తున్నా ఆగ మేఘాల పైన వచ్చి డాం డూమ్ అంటారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు కాబట్టి నోటీసులు ఇస్తాం కేసులు పెడతాం భయభ్రాంతులకు గురిచేసి తమ మాట వినేలా చేసుకుంటారు. అక్కడ పరిస్థితిని బట్టి రూ.5000 నుంచి లక్ష రూపాయల వరకు కూడా వసూలు చేసి అనధికార అనుమతులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంటారన్న విమర్శలున్నాయి. నిర్మాణాలను మధ్యలో ఆపుకోలేక అడిగింది ఇచ్చుకొని తమ పనితాము కానిచ్చుకు పోయే పరిస్థితి పట్టణ ప్రజల్లో నెలకొంటోంది.

### విధులు మరిచి అవినీతిలో ఆరితేరి....

ఆ శాఖలోని చిరుద్యోగి అవినీతి మత్తులో కూరుకుపోయి విధులు మర్చిపోయాడన్న విమర్శలు అక్కడ పలువురు నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆ చిరుద్యోగి వెనక బలమైన శక్తిఅండగా ఉందన్న భయంతో ఆయనను ఎవరు ఎదిరించలేని పరిస్థితి అక్కడ నెలకొంది. అందుకు కారణం కూడా లేకపోలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ పైనే పెత్తనం సాగించడం. తిరిగి ఆ కౌన్సిలర్ దాడి చేశాడని నేపంతో అతనిపైనే కేసు బనయించడం, మరోవైపు రోడ్డు విషయంలోజాతీయ పార్టీకి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి పై కూడా కేసు నమోదు చేయించడం వెనుక అధికార పార్టీకి చెందిన ఒక బలమైన వ్యక్తి అండదండలు ఉన్నాయన్న ధైర్యంతో ఈ చిరుద్యోగు చేస్తున్న ఆగడాలు అన్ని ఇన్ని కావు. అందుకే ఆ చిరుద్యోగితో వివాదాలు ఎందుకులే అంటూ అధికారుల సైతం మిన్నకుండిపోయే పరిస్థితి ధర్మవరం మున్సిపాలిటీలో చోటు చేసుకుంటోంది.

# డాక్టర్ చీటీతో పనిలేదు!!

మొదటి పేజీ తరువాయి

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే 30 శాతం రాయితీ ఇచ్చినా లాభాలు గడిస్తున్నారు.కాగా ఇంతకాలంగా కనీసం 5 శాతం రాయితీ కూడా ఇవ్వకుండా వ్యాపారం చేసిన వారు ఆగ్రహించడం పట్ల ప్రజలు విస్తు పోయారు.కాగా 30 శాతం ప్రకటించిన దుకాణదారుడు ఇపుడు 20 శాతం మాత్రం రాయితీ ఇస్తున్నాడు.అదే దుకాణం పక్కన మరో మందుల దుకాణం ఏర్పాటు చేసి 20 శాతం రాయితీ ఇవ్వడం విశేషం. ఒకే మందు మందుల దుకాణంలో అమ్మే ధరలో 40 శాతం తక్కువ ధరకు జనరిక్ మందుల దుకాణాలలో అమ్ముతున్నారు. ఈ విధంగా చూస్తే మందుల ధరలో కనీసం 60 శాతం లాభాలు ఆర్జిస్తున్నారు.కాగా ప్రభుత్వం ఎందుకు ఈ ధరలు నియంత్రణ చేయలేదు అనేది ప్రశ్నార్థకం.ఇదిలా ఉండగా దగ్గు,జలుబు,సాధారణ జ్వరం లాంటి వాటికి దుకాణం యజమాని మాత్రలు ఇవ్వడం సహజమే.ప్రతి చిన్న రోగానికి డాక్టర్ ను సంప్రదించడం కష్టమే.అయితే అడగ్గానే ప్రాణాంతకమైన నిద్రమాత్రలు ( డైజి ఫామ్) స్టెరాయిడ్ ( మాన్ ఫోర్స్, క్యావర్ట, డే కోసినా , అవిల్) లాంటి మాత్రలు కూడా డాక్టర్ చీ టీలేకుండా అమ్ముతున్నారు. అదే విధంగా డాక్టర్ ఒక మాత్ర రాస్తే మందుల దుకాణంలో మరో మాత్ర ఇచ్చి ఆదే కాంబినేషన్ అని చెబుతారు. కాంబినేషన్ ఒకటే అయినా అది తక్కువ ధరలు, ఎక్కువ కమీషన్ ఇచ్చే మాత్రలు కావడం విశేషం.ఇలా మందుల దుకాణాలలో అడుగడుగునా దగా..భారీగా వంచన, వూహించని లాభార్జన.. ఈ నిజం తెలుసుకున్న వ్యాపారులు బి ఫార్మసీ చేసిన ఇతరుల సర్టిఫికెట్ తీసుకుని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు. కనీసం వైద్యంపై అవగాహన లేని వారు అక్కడే ఉండి..గుడ్డిగా వారికి నచ్చిన మాత్రలు అడిగినవారికి ఇవ్వడం తో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా మందుల దుకాణాలలో ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదే విధంగా ఇష్టారాజ్యంగా స్టెరాయిడ్స్ ఇవ్వడంతో యువత పెడ దోవ పడుతోంది.వీటి అమ్మకానికి డాక్టర్ చీటీ తప్పని సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పార్థుడి క్షమాపణతో సద్దుమణిగిన వివాదం!!

మొదటి పేజీ తరువాయి



చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కందికుంట వెంకటప్రసాద్, నిమ్మల కిష్టప్ప, గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చల పుల్లయ్య, సవితమ్మ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేటి శ్రీధర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వడ్డెర కులానికి చెందిన నాయకులు మాట్లాడుతూ తమ కులానికి పార్టీలో రాజకీయంగా సముచిత స్థానం లభించలేదని, తమను ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని, ఈ విధానానికి చెల్లు చీటీ పాడి తమ కులానికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు పార్థసారథి మాట్లాడుతూ గతంలో వడ్డెర కులానికి మండల జడ్పిటిసి స్థానం కల్పించగా పార్టీకి వెన్నుపోటు పొడిచి ఇతర పార్టీలోకి వెళ్ళాడని ప్రస్తావించారు. దీంతో స్పందించిన వడ్డెర కులస్తులు తమ కులానికి చెందిన వారే వెన్నుపోటు పొడిచారని మాట్లాడడం సమంజసంగా లేదని, ఆ సమయంలో కూడా పలు కులాలకు చెందిన జడ్పిటిసి సభ్యులు పార్టీ మారలేదా అని ప్రశ్నించారు. దీంతో సభలో గందరగోళం నెలకొనగా వెంటనే స్పందించిన పార్థసారథి తన మాటలతో ఎవరైనా బాధపడి ఉంటే క్షమించాలని కోరారు. దీనిపై కలగజేసుకున్న కదిరి టిడిపి సమన్వయకర్త కందికుంట వెంకటప్రసాద్ వడ్డెర సంఘం నేతలను శాంతింపజేశారు. అనంతరం కొద్దిసేపటి తర్వాత సభ యధాతతంగా జరిగింది.

## బెంగళూరుకు వెళ్లే బస్సును నడపండి - టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గత 30 సంవత్సరాల నుంచిరాయదుర్గం నుండి బెలుగుప్ప మీదుగా బెంగళూరుకుకుబస్సు నడిపే వారిని, అయితే గత మూడు



రోజులు గా బస్సు నడపక పోవడంతో టిడిపి పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున నాయకులు పెద్ద తిప్పయ్య రవాణా శాఖ అధికారులపై మండి పడ్డారు. బుధవారం మండల కేంద్రంలో రాయదుర్గం వెళ్తున్న బస్సును బెలుగుప్ప బస్టాండ్ నందు నిలిపివేశారు. నాయకులు మాట్లాడుతూ ఈరోజు నుండి యధావిధిగా బెంగళూరుకు బస్సు నడపాలని లేకపోతే ఉద్యమం చేస్తామన్నారు. బుధవారం ఒక బస్సు మాత్రమే నిలబెట్టామని, నేడు గుండ్లపల్లి హైవేపై భారీ ఎత్తున వాహనాలు నిలిపి రోడ్లను దిగ్బంధం చేస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికులు బెంగళూరు వెళ్లడానికి, మరియు వైద్య చికిత్సలకు వెళ్లే వారు ఇబ్బందులకు గురవుతారని, ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బెంగళూరు బస్సును యధావిధిగా నడపాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మనోహర, బాలాజీ ప్రవీణ్ నాయక్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా...

# జగన్ సేవలు అవసరం

### ఉరవకొండ రెండో సచివాలయంలో ఎపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల బాగు కోసం రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైయస్ జగన్ సేవలు మరోసారి ముఖ్యమంత్రిగా ఏపీకి అవసరమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెండో సచివాలయంలో ఎపి కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జడ్పిటిసి ఎసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఎగరవేసి, సచివాలయంలో రూ.29లక్షల75వేల సంక్షేమ ప్రగతికి సంబంధించి బోర్డును నోడల్ అధికారి చంద్రమౌళితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం తలుపు తట్టి సంక్షేమ పథకాల లబ్దిని వారి ముంగిటకే చేరవేస్తూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అవినీతి రహిత పాలన అందిస్తున్నారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆలోచించే గొప్ప మానవతావాది వైయస్ జగన్ అని తెలిపారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు వారికి అందుబాటులో ఉంచుతూ, మహిళల సాధికారతే లక్ష్యంగా వైయస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, అమ్మ ఒడి లాంటి పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నారని కీర్తించారు. ఆసరా పథకం కింద మహిళా సంఘాలకు నాలుగున్నర ఏళ్లలో రూ.19వేలకోట్లు వారి



ఖాతాలకు జమ చేశారని, మిగిలిన రూ.6వేల కోట్లు త్వరలో అందించి వైయస్ జగన్ మహిళల రుణం తీర్చుకుంటారని మాజీ ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలో ఇంటింటికి కులాయి ద్వారా తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం రూ.2కోట్ల60లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉరవకొండకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి పట్టణానికి నూతన పైపులైను ఏర్పాటుకు రూ.10.కోట్లు మంజూరైనట్లు, త్వరలో గుత్తేదారు పైపులైను నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఒక్క పట్టణానికే ఇల్లు లేని నిరుపేదలకు 3వేల పైచిలుకు ఇంటి నివాస స్థలాలను మంజూరు చేసినట్లు లబ్ధిదారులకు గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో తెదేపా చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్న వైయస్ జగన్ సేవలు ఏపీ కి మరోసారి అవసరమని, ఆయనను ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఉరవకొండ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేశులు, పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రి స్వామి, వార్డు సభ్యులు ఓబులమ్మ, శర్మాస్, ఎంపీటీసీ వన్నూర్ సాబ్, స్థానిక నాయకులు కామర్తి ఎర్రి స్వామి, కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, మైనార్టీ నాయకులు మీరంబాషా, దావుద్, జే సి ఎస్ కన్వీనర్ ఆసిఫ్, దాదు, పట్టణ పార్టీ సమన్వయకర్త మునిగిరిపల్లి ఓబన్న, నాగప్ప, సచివాలయ సిబ్బంది, వార్డ్ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



### గిరిజనుల అభివృద్ధి

# జగన్‌తోనే సాధ్యం

### భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకల్లో లక్ష్మణ్

**అనంతపురం, మేజర్ న్యూస్:**

గిరిజనుల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది ఏపీ సీఎం వైయస్ జగన్ తోనే సాధ్యమని ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ గుజ్జల లక్ష్మణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం గిరిజనుల ముద్దుబిడ్డ 'భగవాన్ బిర్సా ముండా' జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల రెవెన్యూ కాలనీలోఘనంగా నిర్వహించారు. గిరిజన ముద్దుబిడ్డ 'భగవాన్ బిర్సా ముండా' జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నా దొర, ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ గుజ్జల లక్ష్మణ్ కుమార్, గిరిజన నాయకులు సాకే వీరాంజనేయులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ గుజ్జల లక్ష్మణ్ కుమార్ మట్లాడుతూ.. బిర్సా ముండా గిరిజన భూ హక్కు, మత మార్పిడి అంశాలపై బ్రిటిష్ వారి మీద పోరాటాలు చేశారని, స్వాతంత్ర పోరాటంలో గిరిజన హక్కుల కోసం పోరాడి చిన్న వయసులోని తన ప్రాణాలను అర్పించాలని, గిరిజన హక్కుల కోసం గతం నుంచి ఎంతో మంది యోదులు వీరులు పోరాడారన్నారు. వారి పోరాట పలితమే నేడు మనకు పలాలు, రిజర్వేషన్లు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా కత్తి కన్నా కలం గొప్పది అనే స్ఫూర్తి నింపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధతో జగనన్న గోరుముద్ద ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్నారు. నాడు-నేడు పథకం ద్వారా గిరిజన సంక్షేమ హాస్టల్స్‌ని స్కూల్స్ రూపు రేఖలు మార్చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు జీవీఎస్ఎస్ శివ శంకర్ నాయక్, సాకే చిరంజీవి పోలా మహేష్, ఉమామహేశ్వరి, పురుషోత్తం, రాజు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, అధ్యాపకులు, పెద్ద ఎత్తున విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఉపయోగపడేది గ్రంథాలయం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి గ్రంథాలయంలో బుధవారం పిల్లలకు విద్యార్థులకు ఉపయోగపడే తెలుగు పుస్తకాలను బొమ్మల



కథలు పుస్తకాలను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ పట్టణంలో గ్రంధాలయం ఉండటం వలన ఎంతోమంది విద్యార్థులకు రైతులకు పిల్లలకు ఉపయోగపడే పాఠ్యపుస్తకాలను జ్ఞానం పెంచే పుస్తకాలను విద్యార్థుల భవిష్యత్తుకు ఆధారపడే పుస్తకాలు గ్రంథాలయంలో దొరుకును. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హనుమాపురం గ్రామంలో

## 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండలం హనుమాపురం గ్రామ సచివాలయం నందు "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి" ( వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ, అందుకే రాష్ట్రానికి జగనన్నే మరోసారి అవసరం అని స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ శివరామ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సందీప్ కుమార్‌లతో మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నూరస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, మండల ఎంపిడిఓ భాస్కర బాబు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, సచివాల య సిబ్బంది కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్లు శివరామ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, గంగప్ప, ఎంపీటీసీ సభ్యులు కల్యాం సురేష్, సందీప్ కుమార్, ఉప సర్పంచ్ ఆనంద. పార్టీ నాయకులు శివరామ రెడ్డి, గొల్ల సురేష్, సింగాడి మంజు, భీమ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, బసవరాజు, నాగరాజు, వన్నూర స్వామి, శేఖర్ గౌడ, హనుమంత గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దుద్దుకుంట కృషితో గ్రామాలకు సిసి రోడ్లు

**అమడగూరు, మేజర్ న్యూస్ :**



మండలంలోని కొట్టువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జవకల, ఎగువ గువ్వలపల్లి, సానేవారిపల్లి, బాలప్ప గారిపల్లి, కంచరవాండ్లపల్లి, యర్రగుండ్ల వారిపల్లి, కొట్టువారిపల్లి గ్రామాల్లో దాదాపు కోటి నలభై లక్షల తోగ్రామా ల్లో రహదారులకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధరరెడ్డి కృషితో గ్రామీన రోడ్లుకు మాహార్ధశ లభిం చడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మా గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక చాలా కష్టాలు పడ్డామని, మా కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి, సర్పంచ్ ఆదినారా యణ, కాంట్రాక్టర్ జయరామిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయ కులు ప్రతాప్ రెడ్డి, కొండారెడ్డి, ప్రభాకర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రైతులను ఆదుకుంటున్న సహకార సంఘాలు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పుట్టపర్తి సంగం డిసిఒ కృష్ణ నాయక్ తెలిపారు. బుధవారం పుట్టపర్తి సహకార సంఘం అధ్యక్షుడు ఋషికేశవరెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా సహకార సంఘం 70 వ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కృష్ణా నాయక్ మాట్లాడుతూ, రైతులకు తక్కువ వడ్డీకే విధిగా రుణాలు కల్పించడంలో సబ్సిడీ ధరలతో ఎరువులు అందించడంలో సహకార సంఘాలు అందిస్తున్న సేవలు మరువలేనిమన్నారు. రైతుల సంక్షేమం కోసం వారిని ఆదుకోవడం కోసమే ఈ సహకార సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇతర బ్యాంకులకు దీటుగా కేవలం రైతులకు మాత్రమే సహాయం అందించే బ్యాంకులు ఏవైనా ఉన్నాయి అంటే అది సహకార బ్యాంక్ అన్నారు. ఈ సహకార సంఘాలను అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అధ్యక్షుడు ఋషికేశవరెడ్డి మాట్లాడుతూ, తక్కువ వడ్డీకే రుణ సౌకర్యం కల్పిస్తున్న ఘనత సహకార సంఘానికి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి, రమేష్, డిసి ఏవో రాజేంద్రప్రసాద్, రమేష్ బాబు, హరి, సీఈవో రవిశంకర్ రెడ్డి, సిబ్బంది నరసింహులు, లోకేష్, రామకృష్ణ నాగేంద్ర వెంకటేశు హరినాథ్ శ్రీరామ్ రెడ్డి శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు .

## సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలిన నాయకులు

కదిరి, మేజర్ న్యూస్ :



హిందూపురం పట్టణంలో బుధవా రం నిర్వహించిన సామాజిక సాది కార బస్సు యాత్రకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్సిపి నాయకులు తరలి వెళ్లారు. సాధికార బస్సు యాత్రకు 30 వాహనాల్లో నాయకులు తరలి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను కలిసి నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తల డాక్టర్ వెంకట రమణ, గంగన్న, మాజీ పట్టణ అధ్యక్షులు బాహావుద్దీన్, దశరథ నాయుడు, రాంప్రసాద్, పురుషోత్తం రెడ్డి ఫారుక్, చికెన్ జాకీర్, నూర్, మస్తాన్, మహబూబాబాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసుతో ఆశీర్వదించండి : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :రాష్ట్రానికి మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మనసారా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని క్షుణ్ణంగా ఆయా కుటుంబాలకు వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదలకు లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తోందని అన్నారు. పేదల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఆలూరు రమణా రెడ్డి, జడ్పిటిసి నీలం భాస్కర్, సర్పం చులు పార్వతి,సద్దా రమేష్, ఎంపీ టీసీ సభ్యులు ఎల్లయ్య గారి శివారెడ్డి, వెం కటలక్ష్మి, మాజీ సర్పంచ్ కాటమ య్య, మండల కన్వీనర్ నరేష్, ప్రజాప్రతి నిధు లు, మండల నాయకులు, మండల అధి కారులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

### – మాజీ ఎమ్మెల్యే సుధాకర్



**రొళ్ల, మేజర్ న్యూస్ :** కేంద్ర,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. బుధవారం బీజీ హళ్లి పంచాయతీ గ్రామాల్లో ప్రజా ఆశీస్సుల కోసం కాంగ్రెస్ పార్టీ ముం దడుగు కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మడకశిర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉండాల న్నారు. మాజీ మంత్రి మాజీ ఏపిపిసిసి అధ్యక్షుడు ప్రస్తుతం జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి వివరించారు.ఈ సందర్భంగా భారతదేశానికి యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని అవుతున్నాట్లు తెలిపారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రుణ మాపి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా పైన తొలి సంతకం చేయించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని రకాల సదుపాయాలు వస్తాయని విద్యార్థులకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని విభజన చట్టంలోని పొందుపరిచిన అన్ని హామీలను నెరవేర్చుతారన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి జరుగుతుందన్నారు. మడకశిర ప్రాంతం తొమ్మిది సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకపడిందని కావునా మడకశిర మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గౌడప్ప, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్వర్,మాజీ సర్పంచ్ నాగరాజు,నాయకులు పాండురంగారెడ్డి, ఉగ్రప్ప, రామకృష్ణ, ఎస్ రాయపురం నాగభూషణ, మారేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదాస కళ్యాణమండపం అత్యధిక వార్షిక ఆదాయం రూ. 22.50 లక్షలు



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణం లోని కనకదాస కళ్యాణమండపం వేలం పాటలో అత్యధిక వార్షిక ఆదాయం రూ.22 లక్షల 50 వేలు వచ్చినట్టు అనంతపురం జిల్లా కురుబ సంఘం అధ్యక్షుడు తుప్పటీ ఈశ్వరయ్య తెలిపారు.

బుధవారం కురుబ సంఘం కురుబ కుల పెద్దల మరియు కుల ప్రజా ప్రతినిదుల ఆధ్వర్యంలో కనకదాస కళ్యాణమండపం ను రాబోవు మూడు సంవత్సరాల కాలం నకు వేలం పాట నిర్వహించారు. వేలంపాట అనంతరం జిల్లా కురుబ సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ఈ వేలంపాటలో వివిధ ప్రాంతాల నుండి మొత్తం పదిమంది సభ్యులు వేలం లో పాల్గొనగా, పాటలో నిష్పక్షపాతంగా నిర్భయంగా ఏ బంధుప్రీతి లేకుండా నిర్వహించామన్నారు. ఈ వేలం లో సంవత్సరం నకు 22 లక్షల 50 వేల రూ పాయల అద్దె చొప్పున మూడు సంవత్సరము లకు బండి కాశీవిశ్వనాథ్ వేలం పాట లో దక్కించుకోవడం జరిగిందని ఈశ్వరే తెలిపారు. ఈ సంవత్సరం నుంచి సంఘం ఆదాయం విపరీతంగా పెరిగింద న్నారు. వేలంపాట ద్వారా వచ్చిన సొమ్మును కల్యాణ మండపం అభివృద్ధికి మాత్రమే వాడుకోవా లని పెద్దలు నిర్ణయించామన్నారు.

ఈ అమౌంట్ జిల్లా కురుబ సంఘం 62/95 మీద ఉన్న కార్పొరేషన్ బ్యాంక్ అకౌంట్లో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. అందరి పెద్దల ఆమోద యోగ్యంతో ఈ ఫండ్స్ ని ఏ విధంగా ఉపయోగించాలో అం దరం కలిసి నిర్ణయం తీసుకుని కళ్యాణ మం డపం అభివృద్ధికి తోడ్పడు తామని నిర్ణయిం చడం జరిగింద న్నారు. ఇకనుండి కురువ సంఘం సంబం ధించిన ప్రతి పైసాకు అందరి సమక్షంలో లెక్కలు చూపుతామని సొమ్ము పక్కదారి పట్టకుండా చూస్తామని ఈశ్వర య్య తెలి పారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు .ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య . ట్రెజ రర్ తోపుదర్తి శీనయ్య , వసికెరి శివ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిరుతల గౌడ్ ,రాష్ట్ర కార్య దర్శి బ్యాళ్ల నాగేంద్ర, దందువారిపల్లి బండి ఆది నారాయణ.జిల్లా ప్రచార కార్యదర్శి బిజెపి కాటమయ్య. పామల నారాయణ స్వామి .రాష్ట్ర యువత అధ్యక్షులు వశికేరి రమేష్ , నార్పల లక్ష్మీపతి , కోరే విశ్వనాథ్, తుప్పటి హరీష్ , దివిటి సోమశేఖర్ . బుల్లే ఆదినారాయణ. పావురాల జగదీష్, దండు కేశవ, పటాస్ శ్రీకాంత్, నారాయణ స్వామి, కురబ నారాయణస్వామి, నీలపాల రాజగోపాల్, నీళ్లపాల నాగరాజు, గవ్వల రామకృష్ణ. లోలూరు నారాయణ స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా సుబ్బారాయుడు జయంతి వేడుకలు

### – ఆప్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు

తాడిపత్రి మేజర్ న్యూస్:

మాజీ మంత్రివర్యులు తాడిపత్రి నియోజకవర్గ మొదటి శాసనసభ సభ్యులు అయిన చల్లా సుబ్బారాయుడు 109వ జయంతి వేడుకలను అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు తమ పార్టీ వారితో కలిసి తాడిపత్రి పట్టణం యల్లనూరు రోడ్డు సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజ కవర్గ అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ ప్రజా నాయకులు అని ఆయన అన్నారు. కులమతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరి మన్ననలను పొందిన గొప్ప రాజకీయ నాయకులు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రంథాలయల్లోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : 56వ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా రెండవ రోజు బుధవారం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ చైర్మన్ ఎల్ఎం.ఉమా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినీ ,విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రూప్ 2 పోటీ పరీక్షలకు సిద్ధ మవుతున్న నిరుద్యోగులకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్.ఎమ్.మోహన్ రెడ్డి చొరవతో షైన్ ఇండియా మ్యాగజైన్ వారిచే విద్యార్థులకు దాదాపు 350 మంది కి పైగా పోటీ పరీక్షలు నిర్వహిం చారు. వ్యాస రచన పోటీలు, వృత్తలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్ హాజరై పోటీ పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్ ఎం మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సమస్త కార్యదర్శి రమ,జిల్లా వయోజన విద్యాధికారి ఆంజనేయులు, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో అందరికీ న్యాయం చేస్తాం

**- ఆర్డిఓ రమేష్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితాలో అందరికీ న్యాయం జరిగేలా చర్యలు గైకొంటామని, అదేవిధంగా ఇప్పటివరకు ఫారం-6, ఫారం-7, ఫారం-8 లలో మరోసారి విచారణ జరిపి పూర్తి న్యాయం చేకూర్చుతామని ఆర్డీవో రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ వేత్తలతో ఎన్నికల విషయమై స్పెషల్ సమ్మర్ రివిజన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఓటర్లు తొలగింపులు, బదిలీలు, నూతన ఓటర్ల నమోదుపై గల విధివిధానాలపై రాజకీయవేతలతో చర్చించారు. తదుపరి వివిధ రాజకీయ నాయకులు మాట్లాడుతూ డెత్ అయిన వారు, పునాదులు గలవారు ఓటర్లు కూడా ఉన్నాయని వాటిని తొలగించే దిశగా వెనువెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా దొంగ ఓట్లను ఏరివేతలో ప్రత్యేక చర్యలు తీసుకుంటేనే పరిష్కారం అవుతుందని వారు విన్నవించారు. తదుపరి ఆర్డీవో మాట్లాడుతూ రాజకీయ వేత్తల ద్వారా వచ్చిన ఫిర్యాదులను తప్పక స్వీకరించి అనుకున్న గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని బిఎల్ఓ లతో, ఎమ్మార్వోలతో మరోసారి సమావేశాన్ని నిర్వహించి, సమగ్రమైన జాబితా వచ్చే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. బి ఎల్ వో లు గాని, సంబంధిత అధికారులు గానీ ఓటు ప్రక్రియ విషయంలో తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ఓటర్ల ద్వారా ఫిర్యాదులు అందితే కూడా తప్పక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడా ఎటువంటి తప్పిదాలు లేకుండా పారదర్శక తో కూడినటువంటి ఎన్నికల ప్రక్రియ విధానం జరగాలని వారు తెలియజేశారు. బి ఎల్ వో లు కూడా జిల్లా ఎన్నికల కేంద్రం ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే పూర్తి చేయాలని వారు ఆదేశించారు. ఇప్పటివరకు 39,578 నియోజకవర్గ వ్యాప్తంగా ఫిర్యాదులు అందాయని వాటిని పూర్తి దశలో కూడా పనిచేయడం జరిగిందన్నారు. ఇంకను 6,023 తొలగింపుల విషయంలో విచారణ జరిపి తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటర్ల ప్రక్రియను పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో స్టూడెంట్
# జీరో అకౌంట్ ఓపెన్ చేయటంలేదు

**-సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ బ్రాంచ్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో స్టూడెంట్ జీరో అకౌంట్ వెళ్లి అడిగితే నిరాకరిం చడంతో బుధవారం నాడు పెను కొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం విద్యార్థి, విద్యార్థులకు వసతి దీవెన లాంటివి వారి వారి ఖాతాల్లో పడడానికి జీరో అకౌంట్ చేసుకోవలసిన అవసరం స్టూడెంట్ కు ఎంతైనా ఉంది, కానీ బ్యాంకు వారు నిరాకరించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో గురవుతున్నారు. వెంటనే బ్యాంకు మేనేజర్లు బ్రాంచ్ మేనేజర్లు చొరవ తీసుకొని అధికారులకు తగిన సూచనలు అందించాలని వినతి పత్రంలో కోరారు. ఎంతో మంది కూలి పనులు చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటూ ఉంటారు. ప్రభుత్వం పిల్లలకు వసతి దీవెన లాంటివి జీరో అకౌంట్‌లో జమ చేయడానికి అవకాశం ఉంది. చాలా మంది నిరుపేద పిల్లలు డబ్బులు కట్టి అకౌంట్ చేసుకోలేక పోతున్నారు, కాబట్టి అధికారులు స్పందించి విద్యార్థులు భవిష్యత్ కాపాడాలని అధికారులను కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రావూఫ్, జిల్లా అధ్యక్షులు షమీవుల్లా, ఎమ్మార్పీఎస్ టి రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ కోనాపురం పెద్దన్న, డివిఎంసి నెంబర్ నరసింహమూర్తి మహిళా నాయకురాలు ముత్యాలమ్మ, నరసింహులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవ అని గుర్తించిన సీఎం

**-సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రాయుడు**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవ సేవ అని గుర్తించి రాష్ట్రం లోని అన్ని వర్గాల వారి అవస రాలు తీరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రాయుడు పేర్కొ న్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగా లన్న, రానున్న రోజుల లో వైకాపాకు మద్దతు గా నిలవాలని బుధవా రం స్థానిక మూడవ సచివాలయ ఆవర ణలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగన న్నే ఎందుకు కావా లంటే కార్యక్రమంలో సర్పంచ్ పేర్కొన్నారు. రెండవ సచివాలయ పరిధిలో వివిధ వర్గా లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సుమా రు రూ. 21 కోట్ల మేర నేరుగా ప్రభుత్వం ఆర్థిక సాయం అందజే సిందని జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్ తెలిపారు. వైకాపా పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు కొనసాగాలన్న వైకాపాకు మద్దతుగా నిలవాలని గ్రామ సచివాలయాల కార్యదర్శి మల్లా గుండ్ల భాస్కర్ కోరారు. వైకాపా పాలనలో అర్హత ఆధా రంగా సంక్షేమ పథకా లు అందాయని మేలు చేసిన వారి నీ మరవ రాదని తిరుపాల్ నాయక్ అనే ఓ సామా న్యుడు పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, వరలక్ష్మీ వెంకటేశ్వర రెడ్డి. ఎంపీ టీసీ రామకృష్ణ, మండల ఇన్చార్జ్ ఇందుకూరు నారాయ ణరెడ్డి, మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి ఎంపీడీవో విజయలక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**రొద్దం, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం అధికారి హెచ్ నాగరాజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథా లయం ఒక విజ్ఞాన బండాగారమని గ్రంథా లయం విద్యార్థులకు జీవితాంతం ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకమును కొనుక్కో పుస్తకము యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర సమరయోధుల పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, నవలలు, చిన్నపిల్లల కథల పుస్తకాలు, ప్రదర్శించారు.

## ఎర్రమంచి గ్రామంలో రాగుల సేకరణ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఎర్రమంచి గ్రామం నందు రాగి ప్రొక్యూరెమెంట్ (రాగి సేకరణలో) భాగంగా బుధవారం ఎర్రమంచి గ్రామము నందు వివిధ రైతుల దగ్గర నుండి 22 క్వింటాళ్ళు, దుద్దిబండ గ్రామం నుండి 12 క్వింటాళ్ళు మొత్తం కలిపి 34 క్వింటాళ్ళు రైతుల వారి నుండి సేకరించకం జరిగినది. ఇందుకు గాను 1క్వింటాల్ కు రూ.3846లు కనీస మద్దతు ధర ప్రభుత్వం వారి నుండి రైతులకు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిఎం సివిల్ సప్లై అశ్వర్థ నారయణ నాయక్, ఎడిఎ స్వయంప్రభ, మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్, సిఎస్‌డిటి మరియు రైతు భరోసా సిబ్బంది మరియు రైతులు పాల్గనడం జరిగినది.

## మృతుడి కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10వేలు అందజేత



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ మండలం కొండంపల్లి గ్రామంలో మంగళవారం నాడు వైఎస్ఆర్సిపి కార్య కర్త టీ మహేశ్వర్ రెడ్డి మరణించడం జరిగింది. వారి కుటుంబానికి అండగా వైయస్సార్ భీమా నుంచి తక్షణ సాయం కింద పదివేల రూపాయలు బుధవారం మృతుని అమ్మ టి లక్ష్మి దేవమ్మకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గోపాల్ రెడ్డి, నారాయణ, అంజి నాయక్, సచివాలయం కన్వీనర్ ఆదినారాయణ, లక్ష్మీ నాయక్, రాంపురం పంచాయతీ సెక్రెటరీ జమీర్, వాలంటరీ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో బాధితులకి ఆర్థిక సహాయం

**- లయన్స్ టీం మిత్రబృందం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పుట్టుకతోనే పోలియోతో బాధపడుతున్న ఇద్దరు పిల్లలకి పట్టణం లోని ఇందిరా నగర్కు చెందిన లయన్స్ టీం మిత్ర బృందం రూ.21,600లను ఆర్థిక సహాయం కింద నగదును అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ టీం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఒకటవ వార్డు శాంతినగర్కు చెందిన చింతా రామకృష్ణ అనే చేనేత కార్మికునికి ఇద్దరు పిల్లలు పుట్టుకతో పోలియోగా జన్మించారని, 11 సంవత్సరాల నుండి తల్లిదండ్రులే వారికి అన్ని సేవలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం ఇటీవల సోషల్ మీడియాలో రావడం వలన తాము స్పందించి మా లయన్స్ టీం సభ్యుల తరఫున ఆర్థిక సహాయాన్ని వారి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమం మాకు ఆనందముతో కూడిన తృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమములో పూజారి రమేష్,చింత విజయ్, భాస్కర్, చంద్ర, చింత విజయ భాస్కర్, రాఘవేంద్ర, రాజు, మురళి, విశ్వనాథ్, నాగరాజ్, భద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చక్కటి ఆరోగ్యానికి
# యోగ ఒక్కటే పరిష్కారం

**- యోగా మాస్టర్ నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చక్కటి ఆరోగ్యానికి యోగా ఒక్కటే పరిష్కారం అని యోగా మాస్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అభ్యసన అనేది వయసుతో పనిలేదని, ఏ వయసులో ఉన్న వారైనా యోగా చేస్తే ఆరోగ్యం కుదుటపడుతుందని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 5:30 నుంచి 6:30 వరకు యోగా కేంద్రంలో అన్ని వయసులో ఉన్న వారికి వివిధ యోగాసనాలు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, భుజించే ఆహారము, విశ్రాంతి తీసుకునే పద్ధతి తదితర వివరాలను వారు యోగా అభ్యాసకులకు తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా ఎన్నో ఆసనాలను చేయించడం జరిగిందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు చదువుతోపాటు చక్కటి యోగాను నేర్పించే విధంగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా కేంద్రం అధ్యక్షులు గుర్రం వేణుగోపాల్, సుబ్బా శెట్టి, టీచర్ నాగరాజు, విద్యార్థులు, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- డాక్టర్ చెన్నారెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించితే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ పర్యవేక్షణ అధికారి డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపేట మున్సిపల్ బాలికల పాఠశాల తోపాటు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించి విద్యార్థులకు రక్త పరీక్షలను చేయించారా, తదుపరి ఐరన్ మాత్రలను వేస్తున్నారా లేదా అని వారు అడిగి తెలుసుకున్నారు. తదుపరి విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత వల్ల కలిగే ఉపయోగాలు తోపాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వారి వివరించారు. పరిశుభ్రతే అందరికీ ఆరోగ్యాన్ని పూర్తి దశలో ఇస్తుందని, అనారోగ్యం పట్ల నిర్లక్ష్యం వ్యవహరించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్, ప్రాథమిక, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## బోల్తా పడ్డ కారు – తప్పిన పెను ప్రమాదం

**రొళ్ల, మేజర్ న్యూస్ :**



రొళ్ల మండలం జీరిగేపల్లి–హునిసేకుంట ప్రధాన రోడ్డు మార్గ మధ్యలో అదుపుతప్పి కారు బోల్తా పడింది ..దింతో కారు లో ఉన్న ప్రయాణికులకు తృటిలో ప్రమాదం తప్పింది. అగళి మండలం పి.బ్యాడిగేర గ్రామానికి చెందిన వన్నేష్ అనే వ్యక్తి స్నేహితులతో కలిసి హెచ్ టి హళ్లి గ్రామం వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి అందరూ బయట పడ్డారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలియజేశారు..

## ఘనంగా 70వ సహకార వారోత్సవాలు



**రొళ్ల, మేజర్ న్యూస్ :** స్థానిక వ్యవసాయం సహకార సంఘము ఆవరణంలో బుధవారం 70వ సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను అవిస్కరించారు. ఈ కార్యక్రమం లో సహకార వారోత్సవాలక్ సంబందించి మాట్లాడా రు. ఈ కార్యక్రమం లో మడకశిర సబ్ డివిజనల్ అధికారి ముని రత్నమ్మ, అధ్యక్షులు మోతిరామ్ నాయక్, ఏడీసీసీ మేనేజర్ జయరాం చౌదరి, ఆడిటర్ వెంకట రెడ్డి, సూపర్ వైజర్ పాపిరెడ్డి, సీఈఓ హనుమంతరాయప్ప, డైరెక్టర్లు ప్రకాష్ గౌడ్, తిప్పేమల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

**కదిరి, మేజర్ న్యూస్ :**



సర్వీసులో వుండగా మరణించిన డ్రైవర్ ఎం.ఎం.బాష భార్య అమీ దా బేగంకి ప్రావిడెంట్ ఫండ్ నుండి వచ్చిన లింకు ఇన్సురెన్సు మొత్తం రూ.2.50 లక్షల యాబై చెక్కును బుధవారం కదిరి డిపో అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ అందిం చారు. సర్వీసులో చనిపోయిన ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏపిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరు, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎప్పటిక ప్పుడు సమీక్షించి, సెటిల్ మెంట్స్‌లను చేయిస్తున్నారని, సంస్థ నుండి వచ్చిన చివరి పరిష్కార మొత్తములను బాదిత కుటుంబ సభ్యులు జాగ్రత్తగా పొదుపుగా వాడుకోవాలని హరిమోహన్ కోరారు. ఎం.ఎం.బాష కుమారుడికి కారుణ్య నియమకాల క్రింద ఉద్యోగము ఇచ్చేందుకు రికార్డులు సిద్దముగా వున్నాయ ని హరిమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాష కుటుంబ సభ్యులు అల్లాబకష్, ఆఫీసు సిబ్బంది అబ్బాస్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ప్రదర్శన కార్యక్రమం

**కదిరి, మేజర్ న్యూస్ :**



కదిరి శాఖా గ్రంథాల యం ఆధ్వర్యంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు బుధవారం పట్టణంలోని రాణిపేట స్కూలు లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ కార్యక్ర మంలో 110 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ కార్యక్ర మానికి అనుమతించి సహకారం అందించి న మండల విద్యా శాఖ అధికారి చెన్న క్రిష్ణ, ,ప్రధానోపాధ్యాయులు జనార్ధన లకు లైబ్రేరియన్ కృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు అంజనమ్మ,షమీలా , విద్యార్థులు, సిబ్బంది చాంద్ భాష పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు బ్లూ మూన్ స్కూల్ విద్యార్థినులు ఎంపిక

కదిరి, మేజర్ న్యూస్ :

విజయనగరం పార్వ తీపురం జూనియర్ కళాశాల నందు నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల లో కరాటే కోచ్ షేక్షావ లి ఆధ్వర్యంలో పాల్గొన్న బ్లూ మూన్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీ లలో బ్లూ మూన్ కాలేజ్ విద్యార్థినిలు అండర్ 17,60 కేజీల కుమిత్ విభాగంలో పి.సిరి బంగారు పతకం సాధించింది. ఎం.నికిత బాయ్– 56 కేజీల కుమిత్ విభాగంలో స్వర్ణ పథకం సాధిం చింది. ఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపి కయ్యారు.విద్యార్థినిలకు బ్లూ మూన్ స్కూల్ చైర్మన్ మంచి శివశంకర్ అభినం దించారు. అలాగే ఎస్ జిఎఫ్ఐ సెక్రెటరీ సుగుణమ్మ, కాలేజీ యాజమాన్యం, తల్లి దండ్రులు విద్యార్థి నిలకు అభినందిం చారు.



# పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలు పంపిణీ

**రొళ్ల, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం గ్రంథాలయ పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి శ్ శ్రీధర్ పంపిణీ చేశారు.అదేవిధంగా మండలంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వచ్చి తీసుకుని వెళ్లి పాఠశాలలో గల స్టాక్ రిజిష్టర్ నందు ఎంటర్ చేసి , విద్యార్థులకు అందుబాటులో ఉంచి, పంపిణీ రిజిష్టర్ నందు ఏ విద్యార్థికి ఏ బుక్ ఇచ్చారో రాయాలని , అలాగే విద్యార్థులలో పఠన అభ్యసనాన్ని పెంపొందించడా నీ కృషి చేయాలని అలాగే ఈ పుస్తకాలు ఎక్కడ దుర్వినియో గం కాకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయు లకు తెలియజేశారు మన మండలానికి అన్ని పాఠశాలకు కలిపి మొత్తం 4000 గ్రంథాలయ పుస్తకాలు వచ్చినట్లు ఎంఈఓ తెలిపారు.

సమ్మెటివ్ అసెస్మెంట్ – ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను పరిశీలన

మండలానికి సరఫరా చేయబడిన ప్రశ్నాపత్రాల బండిల్స్‌లను మండల విద్యాశాఖ అధికారి పరిశీలించడం జరిగింది. అలాగే మండలంలో ఉన్నటువంటి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల లోపు ఎంఆర్సీ కి వచ్చి మీ



పాఠశాలకు సరిపడా ప్రశ్నాపత్రాల బండిల్స్ సరిపడా ఉన్నాయా లేదా సరిచూసుకొని రిపోర్ట్ ఇవ్వవలసిందిగా తెలియజేశారు ఒకవేళ ఏవైనా తక్కువ ఉన్నచో డిసిఇబి వారిని సంప్రదించి తెప్పించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక పరిషత్ ఉన్నత పాఠశాల రొళ్ళలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు పెట్టాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పరిశీలన చేశారు. పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాదించాలని సూచించారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర పట్టణంలో వుంటున్న గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించు కొని ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రంథాలయ వారోత్సవ చరిత్రను తెలియచెప్పే కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు నిర్వహిస్తున్నారు. రోజు ఒక ముఖ్య అతిథిని ఆహ్వా నించి వారి ద్వారా గ్రంథాలయాలు ఏ విధంగా ఉపయోగప డతాయి అన్న విషయంపై పాఠకులకు తెలియజేస్తూ వివరిస్తు వస్తున్నారు. ఈవారోత్సవాలు 20వ తేదీ వరకు విరామంగా నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు తెలిపారు. రెండవ రోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పుస్తక బండాగారాలు మేధాశక్తి సంపన్నులుగా తీర్చిదిద్దడానికి ఇవి తలమానికంగా నిలుస్తాయన్నారు. చిరిగిన చొక్కా అయిన తొడుక్కో ఓ మంచి పుస్తకాన్ని కొనుక్కో అన్న కాలోజీ కవి మాటల్ని ఇక్కడ ప్రస్తావించారు. ఎందుకంటే సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందని కాలంలో గ్రంథాలయాలే ఎంతో మేధస్సును, జ్ఞాన సంపదను



అందించాయని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా విద్యార్థి దశలోనే ఉన్నత స్థానానికి చేరడానికి గ్రంథాలయాలను నిత్యం సందర్శిస్తూ పటిస్తూ జ్ఞానాన్ని ఆర్థించాలన్నారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసులుమాట్లాడుతూసాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ, గ్రంథాలయాల ఆవశ్యకత నేటికి అలాగే ఉందని తద్వారానే శాశ్వత జ్ఞానాన్ని పొందుగల్గుతాడని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల ఏర్పడబోయే దుష్పరిణామాలు తెలియజేశారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి

కదిరి, మేజర్ న్యూస్ :



పట్టణం లోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యం లో బుధవారం సత్య సాయి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి గోవిందు నాయక్ అధ్యక్షతన బిర్సా ముండా 149వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పార్టీ కార్యా లయంలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ ఇన్చార్జ్ హరి నాయక్,జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు నాయక్, గాండ్లపెంట మండల ప్రధాన కార్యదర్శి బాబు నాయక్,కదిరి పట్టణ అధ్యక్షుడు నంది శెట్టి బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడెంటిటి కార్డులు వితరణ

కదిరి, మేజర్ న్యూస్ :

కదిరి రూరల్ మండలంలోని చవిటి తండా, చిగురు మాను తాండ, గొల్లలచెరువు గ్రామాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు బుధవారం ఆ హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐడెంటి కార్డులను ఇతరుల గావించారు. కార్యక్ర మంలో రాష్ట్ర అధ్యక్షు లు మూడే రవి నాయ క్, మేనేజింగ్ ట్రస్ట్ లక్ష్మీదేవి సర్పంచ్ లక్ష్మీబాయి, ఉపస ర్పంచ్ రవి నాయక్, ప్రధానోపాధ్యాయులు బాబా ఫక్రుద్దీన్ , మహమ్మద్ హనీఫ్, గౌస్ బాషా, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## గుడికట్ల సంబరాల పోస్టర్ల ఆవిష్కరణ

**నల్లమాడ, మేజర్‌న్యూస్ :**

మండలంలోని యర్రవంకపల్లి గ్రామంలో ఈ నెల 19న నిర్వహిస్తున్న గుడికట్ల సంబరాలకు సందించిన పోస్టర్లను జిల్లా అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, ఇతరులు బుధవారం ఆవిష్కరించారు. ఈ గుడికట్ల సంబరాలలో యావత్ కురుబల నిండు మనసుతో ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్నారని, ఈ కార్యక్రమం మరుపురాని విధంగా విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కురుబల కులస్తులు ఒకే రోజు 250 గుడికట్ల ఒకే రోజు ఒకే ప్రాంతంలో ముక్కోటి ప్రతి రూపాలైన బీరప్ప స్వాములను దర్శించి మన ప్రాచీన సాస్కృతి సాంప్రదాయాలను ఐకమత్యంతో కాపాడుతూ మరుగున పడుతున్న కట్టు బాట్లను పునర్మిద్దామని తెలిపారు. ఈ గుడికట్ల సంబరాలను జిల్లాల వారీగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి గుడి కట్ల సంబరాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు శివానంద, ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యదర్శి ఆదినారాయణ, పవన్, ప్రభాకర్, కమ్మన్న, నారాయణస్వామి, మల్లికార్జున, నాగరాజు, శ్రీరాములతో పాటు శ్రీనివాసులు, చంద్రాయుడు, సుబ్బయ్య, అమర్నాథ్, నాగేష్, మల్లికార్జున, పక్కీరప్ప, సాంబశివ, ప్రవీణ్, కరుణాకర్ , ఆంజి, శేఖర్, గంగులప్ప, సుబ్బయ్య, నారాయణప్ప, ఆదినారాయణ, వీరనారప్ప, సురేంద్ర,శ్రీనివాసులు, యశ్వంత్, శశి, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా సంయుక్త కలెక్టర్ చేతన్



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్విని యోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జన్ జాతీయ గౌరవ దివాస్ వేడుకలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమరంలో పాల్గొన్న గిరిజన నాయకుడు బిర్స ముండా చిత్రపటా నికి, ఇతర గిరిజన నాయకుల చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఘనంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజన పిల్లవాడు విద్యను అభ్యసించాలని తెలిపారు. స్వాతంత్ర పోరా టంలో పాల్గొన్న ప్రముఖ గిరిజన నాయకులను స్మరిం చుకోవడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 15న జన జాతీయ గౌరవ దివాస్ దినోత్సవం జరుపుకుం టున్నా మన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు ముండా అని, ప్రజల చైతన్యం కోసం కృషిచేసి వారిలో దేశభక్తి నింపిన వీరుడు బిర్సా ముండా అని కొని యాడారు. గిరిజన తెగల మధ్య జన్యు, జాతి, సాంస్కృ తిక, సామాజిక వ్యత్యాసాలు ఎన్నో ఉన్నాయని దేశం లో 700 పైగా గిరిజన తెగలు ఉన్నాయని పేర్కొన్నా రు. భారతదేశం మొత్తం గిరిజన జనాభాలో రమారమి 12 శాతం ఈశాన్య రాష్ట్రాలలోనే నివసిస్తున్నారన్నారు. వేగంగా జరుగుతు న్న పట్టణీకరణ వల్ల గిరిజన ఆవా సాలు కోల్పోవడం జీవనోపా పాదులు తగ్గిపోవడం జరుగుతున్నప్పటికీ, గిరిజనులు తమ పూర్వీకులు నుండి అందిపుచ్చుకున్న వారసత్వం సంపదను, ఆచార వ్యవహారాలను, సంస్కృత సంప్రదాయాలను కాపాడుకుంటున్నారు. గిరిజనులు జానపద గాధలు కథలు, సాహిత్యం, నృత్యాలు ఆటపాటలు వారి జీవితాలను సుసంపన్నం చేస్తున్నాయన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# కలసిమెలసి ముందుకు సాగుదాం

### – మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** మనస్పర్ధలు లేకుండా తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు కలిసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలంటూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై చేపట్టే ఏలాంటి ఆందోళనైనా ఇరు పార్టీల నాయకులు కలిసికట్టుగా పోరాడి ముందుకెళ్లాలని పార్టీల నేతలు నిర్ణయించారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి-జనసేన పార్టీల నాయకులు ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరు పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అక్రమాలను, అన్యాయాలను తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు కలసికట్టుగా ప్రశ్నించాలని సూచించారు. ఇరు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఓటర్ వెరిఫికేషన్ అవకతవతలను కలిసి ప్రశ్నించాలన్నారు. అనంతరం పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల తరపున ప్రశ్నించడానికి జనసేన పార్టీ ఆవిర్భావమైందని, జనసేన- తెలుగుదేశం కూటమి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని, ఇరు పార్టీ నేతలు సమన్వయంతో కష్టపడి కృషిచేసి జనసేన -తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చే విధంగా గొప్పగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సరిహద్దులో మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం



అమరాపురం మేజర్ న్యూస్ : శ్రీసత్యసాయి జిల్లా హిందూ పురం పట్టణంలో పాలక వైకా పా ఆధ్వర్యంలో జరుగుతు న్న బి సి సదస్సుకు హాజరైం దుకు వస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని మడకశిర ప్రాంత ఆ పార్టీ శ్రేణులు బుధవారం కలిసారు. సరిహద్దు కొడికొండ చక్ పోస్టు వద్దకు మడకశిర నియోజకవర్గ నేతలు రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రవి శేఖర్ రెడ్డి, రంగే గౌడు, సర్పంచ్ వాగేష్, గుడిబండ జడ్పిటిసి బూతరాజు తదితరులు చేరుకోని సాదరం గా పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతించారు. ఈ సంధర్భంగా మంత్రి దృష్టికి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, నేతలు ఎదుర్కోం టున్న సమస్యలతో పాటు పలుకీలక అంశాల విషయాల అంశాలను మంత్రి తో చర్చించినట్లు నేతలు పేర్కొన్నట్లు తెలిసింది. అనంతరం మంత్రి వెంట హిందూపురంకు చేరుకుగా ఈ సంధర్భంగా గుండిబం డకు చెందిన బిహెచ్ రాయుడు మంత్రి పెద్దిరెడ్డి కి తన బయోడెటా అందించి వైకాపా తరుపున మడకశిర నియోజక వర్గంకు టికెట్ ఆశిస్తున్నాని అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిసింది.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

తలుపుల, నార్పల, ఆత్మకూరు, రామగిరి,
గుమ్మఘట్ట, డి. హీరేహాళ్, బొమ్మనహాళ్


# రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి కనిపించడం లేదా?

### – బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీకుమార్‌స్వామి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: వర్షాలు కురవక పంటలు పండక చేసిన అప్పులు తీర్చలేక రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీకుమార్‌స్వామి ప్రశ్నించారు. బుధవారం నగరంలో అర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం జిల్లాలో అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన జిల్లా రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవడంలో విఫలం చెందిందన్నారు. వైసీపీ ప్రజాప్రతినిధులను శాశ్వతంగా ఇంటికి పంపించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు ఇస్తున్న పథకాలే తప్ప రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలేమిల లేవన్నారు. జిల్లాలో నీటి ప్రాజెక్టులు ఎన్నికల సమయంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కొనకొండ్ల రాజేష్ , మీడియా అధికార ప్రతినిధి సోమయ్య, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, బీసీలకు చట్టసభల లో రాజకీయ అవకాశం కల్పించింది తెలుగు దేశం పార్టీ మాత్రమేనని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సమీపంలోని బ్రాహ్మణపల్లిలో జరిగిన అఖిలపక్ష నాయకుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 40 సంవత్సరాల క్రితమే బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాడన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి మూలం తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీఆర్ రాక మునుపు అగ్రవర్ణాల చేతిలో పరిపాలన ఉండేదని, ఎన్టీఆర్ రాకతో బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత లభించిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, పేరుకు మాత్రమే బీసీలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశార ని, అయితే ఆ కార్పోరేషన్లకు నిధులు, విధు లు లేక నిర్వీర్యం చేశారన్నారు. బీసీలకు అం దాల్సిన 77 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. బలహీనవర్గాలకు సంబంధిం చి స్వయం ఉపాధిని కల్పించే 30 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసి బీసీల కడుపు కొట్టిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక స్థానిక సంస్థలలో 10 శాతం రిజర్వేషన్ కుదించారని, విశ్వవిద్యా లయాలలోని ఉప కులపతులుగా అధిక భాగం ఒక సామాజిక వర్గానికే కట్టబెట్టార న్నారు. కుర్చీ కూడా లేని కార్పొరేషన్లను బీసీలకు కట్టబెట్టి, ప్రభుత్వంలోని పెత్తనమం తా ఒక వర్గానికే అప్పగించిన ఘనత ముఖ్య మంత్రికి దక్కిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కేటి శ్రీధర్ మాట్లాడు తూ బలహీన వర్గాలకు భవిష్యత్తులో ఏ రాజ కీయ పార్టీ ఏమి చేస్తుంది అన్నది చర్చిం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సభలలో బీసీల అజెండా మాత్రమే ఉండాల ని, రాజకీయ ప్రాధాన్యత లభించని బెస్త, వడ్డెర, చాకలి, బట్రాజు లాంటి కులాల గురించి మన వేదిక ద్వారా చించాలన్నారు. బీసీలకు కులగనన జరగాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బడ్జెట్ లో కేటాయింపులు జరగాలని, బీసీల అజెండాపై మాత్రమే మాట్లాడాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం కేఈ ప్రభాకర్, మాజీ పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప, కందికుంట వెంకటప్ర సాద్, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, గుండుమల తిప్పేస్వామి, సవితమ్మ, వెంకట్, సామకోటి ఆదినారాయణ, వడ్డే వెంకట్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యా యాదవ్ తో పాటు సిపిఎం, జనసేన పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారథి



# గిరిజన గురుకులాల్లో విద్యార్థులకు... మౌలిక వసతులు కల్పించాలి

**-జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో**
**జిల్లా కలెక్టర్‌ను కోరిన టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని గిరిజన గురుకులాలతో పాటు గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులు సరైన మౌలిక వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యాల కల్పనకు సత్వర చర్యలు చేపట్టాలని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు ప్యారం భరత్ జిల్లా కలెక్టర్ గౌతమిని కోరారు. నియోజకవర్గ వజ్రకరూరు మండల కేంద్రంగా బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ప్యారం భరత్ గిరిజన గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు. వజ్రకరూర్ మండలం రాగులుపాడు గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో విద్యార్థుల చదువుల కోసం అన్ని విధాల చర్యలు చేపడతామన్న ప్రభుత్వం విద్యార్థులకు నిరాశను మిగిల్చిందని తెలిపారు. అనంత పార్లమెంట్ పరిధిలో 58 వసతి గృహాలు, అదేవిధంగా 9 వసతి గృహాలు ఉండగా వీటిలో 6000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. అయితే విద్యార్థుల స్థాయికి అవసరమైన స్నానపు గదులు, మరుగుదొడ్లు, భోజన వసతికి డైనింగ్ హాల్ లేకపోవడం తో వారు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. రాగులపాడు గిరిజన




సంక్షేమ బాలుర పాఠశాలలో 8 టాయిలెట్ గదులు ఉండగా, కేవలం రెండు మాత్రమే విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి సంబంధిత అధికారుల పర్యవేక్షణలో ఉన్నట్లు కలెక్టర్ కు తెలిపారు. గురుకులాలతోపాటు ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు. వసతి గృహాలు, గురుకులాల పట్ల సంక్షేమ అధికారుల పర్యవేక్షణ కరువైందని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్న అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య నాయకులు ధనరాజ్, ఉస్మాన్ భాష, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం కరువు రైతులను ఆదుకోవాలి

**-పలు సమస్యలు పరిష్కరించాలని**
**జిల్లా కలెక్టర్‌ను కోరిన యువ నేత వై భీమిరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తీవ్ర వర్షాభావం నేపథ్యంలో ప్రభుత్వం కరువు రైతును ఆదుకోవాలని, అదేవిధంగా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి తనయుడు, జిల్లా ఖో ఖో కమిటీ అధ్యక్షులు, యువనేత వై భీమిరెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమిని కోరారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ గౌతమి అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత వై భీమిరెడ్డి కలెక్టర్ ను కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత వినతి పత్రాన్ని అందజేశారు. వజ్రకరు మండలం కొనకొండ్లలో ఇల్లు లేని నిరుపేదలు 1200 మంది ఉన్నారని, రెవెన్యూ అధికారులు భూమిని కొనుగోలు చేసి వారికి వెంటనే నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో తీవ్రమైన కరువు దృష్ట్యా జిల్లాలోని 28 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, అయితే మిగిలిన మూడు మండలాలు బెలుగుప్ప, బొమ్మనహాల్, యల్లనూరు లను కరువు ప్రాంతాలుగా ప్రకటించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు, రైతు కూలీల వలసలను నివారించాలని విన్నవించారు. ఉపాధి కూలీలకు అదనంగా 150 వరకు పని దినాలను పెంచాలని, 18 నిండిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేసి ఉపాధి పనులు కల్పించాలని కోరారు. జిల్లాలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి పరిష్కారానికి హెచ్ ఎల్ సి, హంద్రీనీవా, జి బి సి కాలువల ద్వారా అందుబాటులో ఉన్న ఎస్ ఎస్ ట్యాంకులు, చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని, అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వై భీమిరెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో సాగులో ఉన్న గిరిజనులు, తండావాసులకు సాగు భూములకు హక్కులు కల్పించాలన్నారు. అదేవిధంగా వారికి బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణాలను మంజూరు చేయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛభారత్ మిషన్ కింద పారిశుద్ధ్యం పనులు చేస్తున్న హరిత రాయబారులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వారికి వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని యువ నేత వై భీమిరెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమికి వినతి పత్రాన్ని అందజేశారు.

## ఉమ్మడి అభ్యర్థి
# గెలుపు కోసం పనిచేస్తాం

**-ఇన్చార్జిని సన్మానించిన జనసేన నాయకులు**
**జనసేన పార్టీ పామిడి మండల అధ్యక్షులు ధనుంజయ**

అనంతపురం, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతో కలిసి, పొత్తు ఖరారు చేసుకున్నాక ఇరు పార్టీలు కలయిక జరగాలని ఉద్దేశంతోనే బుధవారం గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి జనసేన తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పామిడి మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా జనసేన పార్టీ పామిడి మండల అధ్యక్షులు ధనుంజయ్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో టిడిపి జనసేన సమన్వయ కమిటీ జరగడం గెలుపుకు మొదటి అడుగు అని, వైసిపి అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త చేయి చేయి కలిపి ముందుకు నడవాలని, పోలీసుల అక్రమ నిర్బంధాలకు అరెస్టులకు భయపడకుండా, ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని ఓడించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులందరూ రానున్న రోజుల్లో జనసేన టిడిపి కలిసి చేపట్టబోయే కార్యక్రమాలపై అలాగే గ్రామస్థాయిలో వార్డు స్థాయిలో నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచుకొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై



కలిసికట్టుగా పోరాడాలని, పామిడి గుత్తి గుంతకల్ మండలాల్లో సమస్యలపై ఉమ్మడిగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించడం జరిగినది. రానున్న ఎన్నికలలో ఉమ్మడి పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలని నాయకులందరూ ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల జనసేన పార్టీ నాయకులు వేణుగోపాల్, లాలూ స్వామి, శరత్ కుమార్ , పెన్నా ఓబులేసు, శ్రీనివాసులు, భాస్కర్ గౌడ్ మరియు జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## సూర్య హై స్కూల్ విద్యార్థుల అన్నదానం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్య గుట్టలో గల తిక్క స్వామి దేవాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్య హై స్కూల్ విద్యార్థులు దాదాపు 60మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులు మాట్లాడుతూ తమ బాలల దినోత్సవ పురస్కరించుకొని ఈ సేవలు చేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. తదుపరి పాఠశాల హెచ్ఎం. నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు ఈ అన్నదాన పంపిణీ కార్యక్రమాన్ని చేయడం మాకు కూడా ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ముందు విద్యార్థులు పాఠశాల ద్వారా సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అనంతరం తిక్క స్వామి గుడి కమిటీ వారు విద్యార్థులకు కృతజ్ఞత ఆశీస్సులను తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోతులయ్య, ప్రభావతి, కళావతి, మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా వ్యాపారవేత్త లోకేష్ జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక డివెల్ రోడ్ కాలనీలో నివాసులైన చేనేత పరిశ్రమ వ్యాపారవేత్త వై లోకేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా ఆర్ఆర్ అర్జున్ హెూటల్ నందు తమ మిత్రులతో కేక్ కట్ చేసి తమ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో చేనేత పారిశ్రామిక వ్యాపారవేత్త, డిసి మారుతి, వై రామాంజనేయులు, దాసరి శ్రీకాంత్, నరేష్, మీసేవ నంద, ఫ్యాన్సీ స్టోర్ ఆదినారాయణ, వీవర్స్ కే శివయ్య, డాక్టర్ కృష్ణమోహన్, జి మహేష్ ,వైయస్సార్ పార్టీ ఇందిరానగర్ వార్డ్ మెంబర్ లక్ష్మీదేవి నరసింహులు, వడ్డే వెంకీ, రంగేపల్లి మూర్తి, కొత్తపల్లి శివ, కే భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై లోకేష్ మాట్లాడుతూ రాబోయే తమ జన్మదిన వేడుకలకు కొన్ని కార్యక్రమాలను పేదల కోసం నిర్వహిస్తామని తెలియజేశారు.

## బాల్ బ్యాడ్మింటన్ టీంకు విద్యార్థులు ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ టీముకు వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ టీముకు ఎంపికైన విద్యార్థులు, అంతర యూనివర్సిటీ లీగ్ లో బాల్ బాడ్మింటన్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ సభలో రిజ్వాన్ భాషా మాట్లాడుతూ కళాశాల తరఫున విద్యార్థులు కదిరినందు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ నందు పాల్గొనడం జరిగిందని అందులో తమ కళాశాల ఫైనల్స్ లో రన్నర్స్ గా నిలిచారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు, విద్యార్థులు, రిజ్వాన్ భాషా తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర ౕమంలో ఏవో కరీముల్లా, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ట్యాంకు వితరణ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్కాపురం గ్రామములో గల పంచాయతీ పాఠశాలకు ఒక వాటర్ ట్యాంక్ ను దాత వంకదారి రామచంద్ర గుప్తా, తన భార్య కీర్తిశేషులు వంకదారి సుజాతమ్మ



జ్ఞాపకార్థం కుమార్తెలు నీరజ దేవి, షర్మిల, హేలసా దేవిల చేతులమీదుగా హెడ్మాస్టర్ చంద్రమోహన్ కు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం తోపాటు ఉపాధ్యాయులు దాతకు యువర్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు వై కే. శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, డాక్టర్ బివి సుబ్బారావు, బల్లపల్లి రంగనాథ్, బండి నాగేంద్ర, జయంతి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు బిర్సా ముండా

### - జయంతి కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దేశ స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను బుధవారం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిటిడబ్ల్యూవో అన్నాదొర ఆధ్వర్యం లో నిర్వహించారు. ముందు బిర్సా ముండా చిత్రపటానికి గిరిజన సంఘాల నాయకులు శివశంకర్ నాయక్, జీవీవీఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జుల లక్ష్మణ్, ఉమా మహేశ్వరి, ఫుడ్ కమిటి సభ్యులు రాజు నాయక్, మార్కెట్‌యార్డు కమిటి సభ్యులు సాకే వీరా, పోలా వీరా, ముత్యాలమ్మ, పోలా మహేష్, బంజరా నాయకులు శ్రీరాములు నాయక్, సాకే చిరంజీవి, మానిటరింగ్ కమిటి సభ్యులు రామాంజినేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజనుల ప్రజల కోసం 19వ శతాబ్దంలో అంగ్లేయుల దురగతాలను ఎదుర్కొంటూ పోరాడారని కొనియాడారు. ఈ సందర్భంగా బాలికల నృత్యప్రదర్శన అకట్టుకుంది.

# రైతుల రుణాలన్నింటిని మాఫీ చేయాలి - సీపీఐ



**అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్ :** వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా పంటలు నష్టపోయిన జిల్లా రైతుల అన్ని రుణాల న్నింటిని మాఫి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లి కార్జున డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఎం.రమేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మల్లికార్జున హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ ,రబీలోలక్షల హెక్టార్లలో వేసినపంటలన్ని ఏండిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. జిల్లాలో కేవలం 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారన్నారు. జిల్లా కరవును జాతీ విపత్తుగా ప్రకటించి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పంట పొలాలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, కూలీలకు ఉపాధి హామీ కింద పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శి జి.నరేష్, నాయకులు ధనుంజయ, వెంకటనారాయణ, గోవిందు నాయక్, నగేష్, ఎర్రపోతన్న, హనుమంతు, నాగభూషణ, వేణు, విజయ్. వెంకటరాముదు. రెడ్డప్ప,వెంకటేష్ నాయక్,మహేష్,ం నల్లప్ప. పాల్గొన్నారు.

# 18న బీసీ కులాల ఆత్మీయ సమావేశంకు తరలిరండి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 18న బీసీ కులాల ఆత్మీయ సమావేశం నగర శివారులోని చెరువుకట్టపై ఉన్న శ్రీ సాయి ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి నాగరాజు,జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014లో టిడిపి అధికారంలోకి వచ్చాక బీసీ ఉప కులాలకు టీడీపీ ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ కులాలకు కాదు కదా అధికారులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికలలో బీసీ ల ప్రభుత్వం ఏర్పాటు చేసుకు నేందుకు అందరు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళావయు వెంకటనారాయణ,వడ్డే కుంచెపు వెంకటేష్,కురుబ నారాయణ స్వామి,పెద్దన్న, నరేంద్ర యాదవ్, రాజగోపాల్, సుధాకర్, చంద్రయుడు, మంగలి మళ్ళీ లోలూరు నారాయణ స్వామి, పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

తనకల్లు, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని కుమ్మరిండ్లు క్రాస్ వద్ద కర్ణాటక నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో సెబ్ సీఐ సైదులు తన సిబ్బందితో కాపుగాచి కదిరికి చెందిన కటికి ఇర్ఫాన్ అలీ, షేక్ ముబారక్ అరెస్ట్ పేర్కొన్నారు. వారి వద్ద నుండి 480 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తోపాటు ఒక ఆటోను సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టే బుల్ రఫీ, వెంకట్రామి రెడ్డి, భీమలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం..

### - రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వీఎం పాండురంగప్ప

**రొళ్ల, మేజర్ న్యూస్ :** గత నాలుగున్నర ఏళ్ల కాలంలో జగన్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా కేంద్రం లోని శ్రీనివాస కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు బీసిలకు వైసీపీ ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటంలో భాగంగా జిల్లాలోని కుల సంఘాలు, ప్రజా సంఘాలు అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఆ కార్పొరేషన్ లో ఏ ఒక్కరికి సబ్సిడీ పథకాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్ల ను దారి మళ్లించి బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. బిసిలకు తెలుగుదేశం పార్టీ 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అందులో జగన్మోహన్ రెడ్డి 10 శాతం కోత విధించి 24 శాతం రిజర్వేషన్ కల్పించిన కారణంగా 16800



మంది బీసీలు అధికారం కొల్పొయారని తెలిపారు. బీసీల హక్కు గా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధులు నుండి స్థానిక సంస్థలో రిజర్వేషన్ల అంశం లోను నిరాదరణకు గురైనట్లు తెలిపారు. కులవృత్తులు చేతివృత్తులకు గత ప్రభుత్వం అందించిన ఆధారణ పని ముట్లను ఇవ్వకుండా నట్టేట ముంచారన్నారు. బీసీ నేతలపైన పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.అయన వెంట రొళ్ల మండలం నుంచి నారాయణ ప్ప,జయరామప్ప,జిల్లా డైరెక్టర్ రవికుమార్ మండల రైతు అధ్యక్షులు చంద్రప్ప యువనాయకుడు మంజునాథ్ మాజీ డీలర్ బ్జోటగౌడు, సీనియర్ నాయకులు హనుమంతరాయప్ప, పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుంచి మా భూమిని కాపాడండి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** దశాబ్దాల కాలం నుంచి తాము సాగు చేసుకుంటున్న భూమిని తమకు తెలియకుండా మరొకరు రాజకీయ అండదండలతో, తమ భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని తమ భూమిని కాపాడాలని వడ్డీ అచ్చమ్మ అనే మహిళ వాపోయింది. పుట్టపర్తి రూరల్ మండలంలోని గువ్వల గుట్టపల్లి గ్రామానికి చెందిన అచ్చమ్మ అనే మహిళ తమ భూమిని కాపాడాలని కోరుతూ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు విన్నవించుకుంటున్నది. బాధితురాలు అచ్చమ్మ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త వడ్డీ అక్కులప్ప 25 సంవత్సరాల క్రితం మృతి చెందారని, అంతకుమునుపే తాము పెడబల్లి రెవిన్యూ గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 192-1 లో 2 48 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ ఉన్నామన్నారు. అప్పటికే తన భర్త పేరు మీద ప్రభుత్వం పట్టా మంజూరు చేసిందని, తన భర్త జీవించి ఉన్న కాలంలో పెడబల్లి సహకార సొసైటీ నందు రుణం కూడా పొందామన్నారు. తన భర్త అక్కులప్ప మరణించిన తర్వాత నాకు తెలియని తనం వల్ల, తన భర్త



పేరు మీద ఉన్న భూమిని తన పేరుపై రెవెన్యూ రికార్డులలోకి బదిలీ చేసుకోలేక పోయాను అన్నారు.కొంతకాలం క్రితం గువ్వలగుట్టపల్లి గ్రామానికి చెందిన కొందరు నా భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా రాజకీయ అండదండలతో అధికారులపై ఒత్తిడి తెస్తూ తన భూమిని కాజేయయ డానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని మండల తాసిల్దార్ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పలుమార్లు విన్నవించుకున్నానని బాధితురాలు అచ్చమ్మ వాపోయింది. ఆక్రమణకు గురవుతున్న తన భూమికి సంబంధించి న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందనలో సైతం ఫిర్యాదు చేశానన్నారు. ఈ విషయంలో అధికారులు తమకు న్యాయం చేయకపోతే తమ కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యం అని అచ్చమ్మ పేర్కొన్నది.

### రైతులను ప్రభుత్వం

# అన్ని విధాలా ఆదుకోవాలి

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి

**శింగనమల మేజర్ న్యూస్ :**
రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ శింగనమల మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి, శింగనమల నియోజక వర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు లేక రైతులు వేసిన పంటలు చేతికందక పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు పీకల్లోతప్పుల్లోకూరుకుపోయారని, రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు అందించి ఆదుకోవాలని, ప్రతి రైతుకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం అందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మధు యాదవ్, రాము, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, లక్ష్మ రంగయ్య సూరి రూప్లా నాయక్, రవిశంకర్, రామ్మోహన్ రామసుబ్బారెడ్డి, నాగరాజు దుబ్బన్న, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం స్వాధీనం



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :
బుక్కరాయసముద్రం మండలం, వడియంపేట గ్రామం దగ్గర, 44 నెంబర్ జాతీయ రహదారిపై పంజాబీ డాబా హెూటల్ ఎదురుగా విజిలెన్స్ అధికారులు . సాయి ప్రసాద్, సి.ఐబీ ఎల్. రవీంద్రనాథ్, స్థానిక మండల రెవెన్యూ అధికారులతో కలసి తనిఖీ చేసి అక్రమ రవాణా చేయుచున్న 301.50 క్వింటాళ్ళ రేషన్ బియ్యమును మరియు ఏపీ-39-డబ్లూ-1339 నెంబరు గల లారీనిలి జప్తు చేసి 1955 నిబందనల మేరకు చట్టపరమైన చర్యల నిమిత్తం సిఎస్‌డిటి రామకృష్ణారెడ్డి బుక్కరాయ సముద్రం స్వాదినపరచడం జరిగినది. నిందితులైన బియ్యం యజమాని రత్నకుమార్‌బీ డ్రైవరు రహిమాన్ , వాహన యజమాని. కరీముల్లా లపై , 1955 మేరకు 6ఏ కేసు నమోదు చేయించడమైనది.

## గిడ్డంగిని అనువైన చోట నిర్మించాలి : బిజెపి నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :
రైతాంగ అవసరాల నిమిత్తం మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లిలో నిర్మిస్తున్న గిడ్డం గిని సురక్షితమైన, అనువైన ప్రదేశంలో నిర్మించాలని, ప్రస్తుతం చేపట్టిన ప్రదేశం అణువుగా లేదని బిజెపి మండల నాయకులు మండల తాసి ల్దార్ నాగేంద్రకు వినతి పత్రం అందజేశారు. రాళ్ల అనంతపురం సొసైటీ ఆధ్వర్యంలో సుమారు రూ. 40 లక్షల నాబార్డ్ నిధులతో రైతులు పండించిన పంటను నిలువ చేసుకోవడానికి నిర్మింప తలపెట్టిన గిడ్డంగిని స్థానిక వాగు ప్రదేశంలో చేపట్టారని, భవిష్యత్తులో కొద్దిపాటి వర్షం వచ్చిన వాగులో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని తద్వారా రైతులు నిలువ చేసిన పంట నీటిపాలయ్యే ప్రమాదం ఉందన్నారు సంబంధిత అధికా రులు, నాయకుల నిర్లక్ష్యం కారణంగా నీరు ప్రవహించే వాగు ప్రదేశంలో గిడ్డంగి నిర్మించడానికి పనులు చేపట్టడం ప్రభుత్వ సూచనను విస్మరించడమే అన్నారు. ఇప్పటికైనా గిడ్డంగి నిర్మాణాన్ని వాగు ప్రదేశంలో కాక సురక్షిత మైన ప్రాంతంలో చేపట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## కుమారుడి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

కదిరి, మేజర్‌న్యూస్ :




తన కుమారుడు సురేష్ గత 30 రోజుల నుండి కనిపించడం లేదని తల్లి ఉలిగెమ్మ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు.. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం లోని సుగూరు గ్రామానికి చెందిన సురేష్ కదిరి మండలంలోని జౌకుల గ్రామానికి చెందిన చిన్నప్ప పెద్ద కుమార్తె వీరనారాయణమ్మ 2014లో వివాహమైనట్లు తెలిపారు. ఇద్దరు కుమారులు ఉన్నారని, తన కోడలు ప్రస్తుతం మున్సిపాల్టీలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా విడిపోయారని, 5 నెలల క్రితం మళ్లీ పెద్దల సమక్షంలో రాజీ చేయడంతో కదిరిలో కాపురం ఉంటున్నారని, అయితే నెలరోజులు తన కుమారుడు కనిపించడం లేదని, ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిక్కం జానయ్య, కర్నూలు జిల్లా జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమన్నతో పాటు సుజ్ఞాన, శివారెడ్డి, సిద్దప్ప, సుందర్‌రాజు పాల్గొన్నారు.

## దళితుల పంతం వైసీపీ అంతం మా నినాదం

### – ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లికార్జున

తాడిపత్రి మేజర్ న్యూస్:



దళితుల పంతం వైసీపీ అంతం మా నినాదం అని ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లికార్జున అన్నారు. ప్రశ్నించే దళితులపై అక్రమ కేసులు బనాయించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై , దళిత నాయకుల పై ప్రతిరోజు అక్రమ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కాపు రామచంద్రారెడ్డి చేస్తున్న ఇసుక అక్రమ రవాణా అవినీతిని ప్రశ్నించినందుకు కణేకలు కు చెందిన దళిత నాయకుడు ఆంజనేయులుపై అక్రమ కేసు నమోదు చేశారన్నారు.సుప్రీంకోర్టు సోషల్ మీడియా ద్వారా ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని చెప్పినా కూడాపోలీసుల అధికార పార్టీ నాయకులు ఒత్తిడితో కేసు నమోదు చేసి దళితులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. దళితులను అణచివేయడమే దిశగా వైసిపి ప్రభుత్వం పట్టం కట్టిందన్నారు. ఆంజనేయులుపై అక్రమ కేసు బనయించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆంజనేయులుకి అండగా ఉంటామని ఆయన తెలిపారు.

## మంద కృష్ణ మాదిగను విమర్శించే స్థాయి అర్హత లేదు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ బీజేపీతో ప్యాకేజి తీసుకుని దళితులను అమ్మేశారని విమర్శించే అర్హత ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరావుకు లేదని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభుకుమర్ మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా మాదిగల జాతి కోసం పోరాడుతున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం వచ్చాక మాదిగలకు ఎంతో గౌరవం దక్కిందన్నారు. ప్రధాన మంత్రి అయ్యాక ఒక ఎస్సీని రాష్ట్రపతి చేశాడని, కేంద్ర మంత్రివర్గంలో ఎస్సీలు కేంద్ర మంత్రులుగా ఉన్నారని, ఎస్సీ వర్గీకరణ సభకు ఒక ప్రధానమంత్రి వచ్చి నేనున్నానని మందకృష్ణ మాదిగకు భరోసా చూసి ఓర్వలేక వారి పైన పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తున్నారన్నారు. నోరు అదుపుకు పెట్టుకో,పెట్టుకోకపోతే రాష్ట్రంలో ఎక్కడ తిరుగులేవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాకే శివశంకర్, శివ, రాజేష్, మహేష్ ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివి ఉద్యోగులకు శిక్షణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కెజిబివిలల్లో నూతనంగా నియమితులైన ఉద్యోగులకు రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నగర శివారులోని వైవి శివారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సమగ్రశిక్ష ఏపీసీ జె.వరప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కెజిబివి ఉద్యోగులకు ఈనెల 16 నుండి ఆరు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుండి మొత్తం 214 మంది ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. 19 మంది రిసోర్స్ పర్సన్‌లు, రాష్ట్ర అబ్జర్వర్లు వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణాకు హాజరయ్యేందరికి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఏపీసీ తెలిపారు.

## ద్విచక్ర వాహనం నుంచి పడి మహిళలకు గాయాలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

అనంతపురం రూరల్ మండల పరిధిలోని కందుకూరు రోడ్డులో ద్విచక్ర వాహనంలో నుంచి పడి మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ధర్మవరం పట్టణానికి చెందిన షాహిదా అనే మహిళకు తీవ్ర గాయాలయ్యా యి. అనంతపురం నగరంలో ప్రైవేటు ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ద్విచక్ర వాహనం లో నుంచి పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన షాహిదాను హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

### – వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

కేటాయించిన ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి హౌసింగ్ పై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, లేఔట్ ప్రత్యేక అధికారులు, డివిహెచ్చెచ్ లు, డిఈఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటి సెక్రటరీలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా 31,336 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 7,511 నిర్మల పూర్తి కావడం జరిగిందని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు గురువారం రోజు మండలాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటి సెక్రటరీలు, హౌసింగ్ అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని బేసిమట్టం స్థాయిలో ఉన్న లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. బేసిమట్టం స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుల ఇంటింటికి తప్పనిసరిగా వెళ్లాలని, నెలకొన్న ఇబ్బందులను తెలుసుకొని వాటిని నివృత్తి చేసి ఇళ్ల నిర్మాణంలో పురోగతి వచ్చేలా చూడాలన్నారు. ఆయా మండలాల



పరిధిలో వచ్చే సోమవారంలోగా కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. సోమవారం హౌసింగ్ పై మళ్లీ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఆలోగా కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలన్నారు. నవంబర్ నెలాఖరు నాటికి ఆర్.ఎల్, ఆర్.సి స్థాయిలో 7,070 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటివరకు 2,158 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 4,913 నిర్మాణాలను నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఆర్.ఎల్, ఆర్.సి స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాల న్నారు. మ్యాజిక్ సోప్ పిట్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు అన్ని పూర్తి చేసి సకాలంలో బిల్లులు చెల్లించేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ మరియు హౌసింగ్ పీడీ నరసింహారెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచిత కంటి వైద్య శస్త్ర చికిత్సలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

15 మంది చిన్నారులకు పుష్పగిరి కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు ఆర్ బి ఎస్ కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నారాయణ స్వామి అనంతపురం నవంబర్ 15 న్యూస్ రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగం గా జిల్లాలోని వివిధ ప్రాంతాలు నివసిస్తున్న చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించి 15 మంది చిన్నారులకు కంటి శస్రసికిత్సల కోసం పుష్పగిరి కంటి వైద్యశాల కడపకు జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి పంపడం జరిగిం దని వారు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సర్వజన ఆస్పత్రిలో ఉన్న డి ఈ ఐ సి కేంద్రం నుంచి పుష్పగిరి కంటి వైద్యశాలకు చిన్నారు లను పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌బిఎస్ కే జిల్లా ప్రోగ్రాం అధికారి జి.నారాయణస్వామి మాట్లాడుతూ.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈ బి. దేవి, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు



లోబడి గుర్తించబడిన పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారికి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి సత్వర చికిత్సలకై విచ్చేసిన అప్పుడే పుట్టిన వయసు బిడ్డ నుంచి 18 సంవత్సరములు వయస్సు వరకు గుర్తించబడిన కంటి లోపాలు గల 15 మంది చిన్నారులతో బాలల దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కడప జిల్లాకు ఉచిత రవాణా, భోజన వసతి కల్పిస్తూ తదుపరి శస్త్ర చికిత్సల నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం తిరిగి పుష్పగిరి కంటి ఆసుపత్రి నుంచి వారి సహాయకులు ద్వారానే ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తూ అనంతపురం జిల్లాకు ఈ పిల్లలను మరియు వారి సహాయకులను తీసుకురావడం తీసుకొని రావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య చిన్నపిల్లల వైద్య నిపుణులు, మేనేజర్ రజిత, ఆప్టోమెట్రీషియన్ జ్ఞాన ప్రసన్న, డి ఈ ఐ సి సిబ్బంది, పుష్పగిరి కంటి ఆసుపత్రి సహాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎంపీపీ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ఎంపీపీ రమణారెడ్డి అన్నారు. సచివాల యం-2పరిధి లో జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ముఖ్య అథితిగా ఎంపీపీ రమణారెడ్డి పాల్గొ న్నారు. ముందుగా దివంగత ముఖ్య మంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణా రెడ్డి మాట్లాడుతూ మన జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికి ఆదర్శ వంతంగా నిలి చాయని, జగనన్న రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు, నవరత్నాలు అమలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న కావాలని, విద్యార్థులు భవిష్యత్ బాగుండా లంటే జగనన్న కావాలని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రైతుల రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన జగనన్న రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ మన ప్రభుత్వ పాలన లో రైతాంగానికి పెద్ద పీటవేసారని, కుల, మత, బేధం లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మరోసారి రాష్ట్ర ముఖ్య మంత్రిగా మన జగనన్నను ఆశీర్వ దించాలని



ఆయన కోరారు. అనంతరం బసవన్నకట్ట దగ్గర ఉన్నటువంటి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీజెం డాను ఆవిష్క రించారు. ఎంపీడీవో శకుం తల, సర్పంచ్ పంచరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి వసుం ధర, మండల కన్వీనర్ బట్టి హైదరవలి, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, ఎంపీటీసి సుమియా, సింగల్ విండో డైరెక్టర్ ఆది, ఈశ్వర్ రెడ్డి వైకాపా కార్యకర్తలు, సచి వాలయ సిబ్బంది, వాలింటర్లు తదిత రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చల్లా సుబ్బరాయుడుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్:



మాజీ మంత్రి చల్లా సుబ్బరాయుడు 109వ జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు సర్కిల్ లో ఉన్న చల్లా సుబ్బరాయుడు విగ్రహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన రాజకీయ ప్రయాణం ఎనలేనిదన్నారు. నిజాయితీకి నిదర్శనంగా పరిపాలన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు దూదేకుల బాబయ్య, గంగులకుంట కేశవరెడ్డి,కౌన్సిలర్లు రాఘవేంద్రర ప్రసాద్, కర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు బుధవారం 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శనలో పుస్తకం ఆవశ్యకతను గురించి తెలుపుతూ – పుస్తక ము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పట ి నుంచే అలవర్చుకోవాలని గ్రంథాలయ అధికారి రవికుమార్ నాయుడు అన్నారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం అని తెలిపారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడమైనది. ఈ పుస్తక ప్రదర్శన లో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు , ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు-కథల పుస్తకాలు, ప్రదర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి. రవికుమార్ నాయుడు ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు అనిల్ , స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భార్యపై భర్త దాడి

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :



నగరంలోని రామచంద్ర నగర్ లో భార్యపై భర్త దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రామచంద్ర నగర్ కు చెందిన షమీం అనే మహిళపై ఆమె భర్త బాబా ఫక్రుద్దీన్ మద్యం మత్తులో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం అవడంతో హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పు తీర్చాలంటే గోవిందుడిని మొక్కుకోవాల్సిందే..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో కొంతమంది వడ్డీ వ్యాపారస్తులు మధ్యతరగతి కుటుంబాలను సర్వనాశనం చేస్తూ నూటికి ఐదు రూపాయల నుండి పది రూపాయలు వరకు ప్రజలు నడ్డి విధిస్తూ మధ్యతరగతి కుటుంబాలలో చిచ్చు రేపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు.




వివరాల్లో వెళితే పామిడి పట్టణంలో ఒక వడ్డీ వ్యాపారస్తుడు రోజుకి ఐదు రూపాయల నుండి పది రూపాయలు వడ్డీ తీసుకుంటూ ధనార్జనే ధ్యేయంగా ప్రజలను పీడిస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారు. వడ్డీ వ్యాపారస్తుడు ఏకంగా నాకు డబ్బులు ఇవ్వాలని పామిడి పట్టణంలో ఒక వ్యక్తి దగ్గరికి వెళ్లి నీ అంత చూస్తా లేకపోతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని బెదిరిస్తున్నారు. బాధితులు పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కి వెళ్ళగానే అక్కడ ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ నీకు ఎంత వడ్డీకి ఇచ్చాడు అడుగగా నాకు నూటికి ఐదు రూపాయల ప్రకారం తీసుకున్నాడు. వడ్డీ వ్యాపారస్తులకు ఒక ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాస రావు నిబంధనలకు విరుద్ధంగా ప్రామిసరీ నోట్లు రాస్తూ చలామణి అవుతున్నారని ఏకంగా వడ్డీ వ్యాపారస్తునే చెప్పడం గమనార్హం. సపోర్టుతో అధిక వడ్డీ చేస్తున్నారని లబోదిబోమంటున్నారు. నాతో పాటు మరికొందరు కూడా ఇస్తున్నారు. ఇలాంటి వారిని అరికట్టాలని బాధితుడు లబోదిబోమన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వడ్డీ వ్యాపారం ఎవరైనా అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

## డి హిరేహాల్ గ్రంథాలయంలో 'పుస్తక ప్రదర్శన'

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** డి. హిరేహాల్ శాఖా గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శనను గ్రంథాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని హెచ్. ఉషారాణి మాట్లాడుతూ పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకత గురించి తెలుపుతూ పుస్తకం ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచి అలవర్చుకోవాలని చెప్పడం జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర సమర యోధుల సంబంధించిన పుస్తకాలు విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు , కథల పుస్తకాలు ప్రదర్శిం చడం జరిగింది.



## జిల్లా ఎస్పీ పేరున ఫేక్ కాల్/ మెసేజీతో సైబర్ నేరానికి పాల్పడాలనుకున్న వారి ఆటకట్టు

**- ఛేదించిన అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు, ప్రత్యేక పోలీసు బృందం**

**- తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన మహిళగా గుర్తించి అరెస్టు చేసిన పోలీసులు**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఫోటోను ప్రొఫైల్ గా పెట్టుకుని స్థానిక 1 టౌన్, 2 టౌన్, రూరల్ , ఇటుకలపల్లి ఇన్స్పెక్టర్లకు అర్జెంట్ పనిమీద వున్నాను. కొంత డబ్బులు పంపమని వాట్సాప్ నందు చాటింగ్ లు వెళ్లాయి. సదరు విషయంపై 1 టౌన్ ఇన్స్పెక్టర్ రెడ్డెప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనంతపురము 1 టౌన్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందం రంగంలోకి దిగింది. దర్యాప్తులో భాగంగా ఫేక్ కాల్ , మెసేజీ వచ్చిన ఫోన్ నంబర్ తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందినదిగా గుర్తించారు. వెంటనే ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం కోయంబత్తూరుకు వెళ్లి సైబర్ నేరానికి యత్నించిన విజయలక్ష్మిని కేసు విచారణ నిమిత్తం అనంతపురం



తీసుకొచ్చి అరెస్టు చేశారు. (నోటీసులు అందజేశారు). సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో ఆమె ఇలా సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడించింది.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని స్థానిక గ్రంథాల యశాఖ నందు 56 వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాలలో భాగం గా బుధవారం గ్రంథాల యాధికారిని ఫరియా భాను ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శ న కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఒక ప్రదర్శ నలో భాగంగా పోటీ పరీక్షల కు సంబంధించిన పుస్తకాలు, నవల లు, కథలు,పుస్తకాలు,కవితలు,ఆధ్యాత్మిక పుస్తకాలు, వినోదానికి సంబంధించిన పుస్త కాలను ప్రదర్శించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూపసముద్రంలో 'ఏపికి జగనే ఎందుకు కావాలి'



రాయదుర్గం, మేజర్ న్యూస్ : మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశుకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంను ఎమ్మెల్యే ప్రభుత్వ కాపు రామచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం భూప సముద్రం గ్రామంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా భూప సముద్రం సర్పంచ్ అనిల్ కుమార్, గుమ్మగట్ట జడ్పిటిసి పిఎస్ మహేష్, గుమ్మగట్ట మండల కన్వీనర్ కాంత్ రెడ్డి, కేపీ దొడ్డి సర్పంచ్ రమేష్, బేలేడు సర్పంచ్ ఉమేష్ రెడ్డి, గోనబావి ఎంపీటీసీ గోవిందు హాజరై ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని వివరంగా అడి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వంలో అమలైన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచులు, ఎంపీటీసీలు భూప సముద్రం వైఎస్ఆర్సిపి నాయకులు గుమ్మగట్ట మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, సచివాల సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ వైఎస్ఆర్సిపి

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సందర్భాల్లో ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యేకు తెలియజేశారు. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం రామగిరి గ్రామంలో మళ్లీ జగనే సీఎం కావాలని కార్యక్రమం చేపట్టారు. అందులో ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపిస్తూ ఏమాత్రం అవినీతికి తావు లేకుండా డైరెక్ట్ గా లబ్ధిదారి అకౌంట్లోకి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందుతున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర ప్రజల కోసమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంది అందరికీ న్యాయం చెందుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, ఆత్మ కమిటీ చైర్మన్ సోమశేఖర్, వైస్ ఎంపీపీ కాయల మహేష్, వెంకటరామిరెడ్డి, నీలూరు రమణారెడ్డి, బద్రీనాయక్, రామాంజనేయులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓను కలిసిన మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి ని జిల్లా మెడికల్ ల్యాబ్ ఒనర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సం దర్భంగా ఆమెను కలిసి ఆమెను ఘనంగా సన్మానించారు. జిల్లా అసోసియేషన్ తరపున మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమ ములో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు విల్సన్, ఉపాధ్యక్షుడు ధీరజ్, రామ్మోహ న్ రెడ్డి, దామోదర్, చంద్రన్న, నాగరాజు, సురేష్, రాజేంద్ర, మనోజ్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఎప్పటికీ నిలిచేలా సంక్షేమ పథకాలు..

**- ఎన్నికల హామీలు 99శాతం అమలు చేసిన ఏకైక సీఎం జగన్**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రజల్లో ఎప్పటికీ నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు అమలు చేసి, తన నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎంపీపీ పెద్దన్న అన్నారు. గంగవరం గ్రామంలో గ్రామ సచివాలయం నందు బుధవారం 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే' (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం జరిగింది. ముందుగా పార్టీ జెండాను ఎగురవేశారు. తదుపరి సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు సంబంధించిన సమాచార బోర్డులను, పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీపీ పెద్దన్న ఎంపీటీసీ ప్రసాద్ సర్పంచ్ రోజా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సీఎం జగన్ తనదైన ముద్రతో పాలనలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన హామీలను 99శాతం అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్ ఒకరే అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నిండాలన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మళ్లీ జగనే రాష్ట్రానికి సీఎం కావాలని ప్రజలంతా సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు గంగవరం గ్రామపంచాయతీ పరిధిలో 33 సంక్షేమ పథకాల గాను 28.81కోట్లు రూపాయలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. జగనన్న పరిపాలనలో అభివృద్ధిలో భాగంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు ఆర్బీకే జగనన్న ఆరోగ్య కేంద్రం వద్ద వైయస్సార్సీపీ నాయకులు సెల్ఫీ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలియ చెప్పే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మాధవరెడ్డి, పంచాయితీ సెక్రటరీ జగదీష్, కో ఆప్షన్ నెంబర్ చిన్న మస్తాన్ వలి, సచివాలయ కన్వీనర్లు రాము, చాముండేశ్వరి, మండల కన్వీనర్ మచ్చన్న, నాయకులు లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, బాబురెడ్డి, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

